RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 23 సెప్టెంబర్ 2025 మంగళవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:96

# సింగరేణి కార్మికులకు 819 కోట్ల లాభాల బోనస్

## 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 22**దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. సింగరేణి సంస్థ గత ఏడాది సాధించిన విజయాలు, లాభాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తం రూ.819 కోట్ల రూపాయల బోనస్ ప్రకటించడంతో దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్న సమయంలో కేంద్రంతో చర్చించి సంస్థను కాపాడినది కాకా వెంకటస్వామి కృషి వల్లనే నేడు సింగరేణి దేశానికి వెలుగులు ఇస్తోంది" అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు బోనస్ నిర్ణయం ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయన పేర్కొన్నారు. "సింగరేణి కార్మికుల శ్రమతోనే రాష్ట్రం, దేశం నిలబడుతున్నాయన్నారు. వారి త్యాగానికి గౌరవంగా లాభాల్లో వాటా పంచడం పండుగ శుభవార్త" అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సింగరేణి సి అండ్ ఎండీ చైర్మన్ బలరాం నాయక్, ప్రజాప్రతినిధులు, వివిధ యూనియన్ ల నేతలు, సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మంత్రి సమీక్ష

## బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తిచేయాలని మంత్రి ఆదేశం





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22, ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా,:** అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన అందోల్- అజ్జమరి, బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై (ఆర్ అండ్ బి) అధికారులతో మంత్రి సమీక్షించారు, బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయాలని మంత్రి ఆదేశం బ్రిడ్జికి అనుసంధానం చేసే,అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మంత్రి ఆదేశించారు, రెవెన్యూ, (ఆర్ అండ్ బి) ఇరిగేషన్ శాఖల మధ్య, సమన్వయం చేసుకొని, బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు, భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను, వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు, ఈ సందర్భంగా జోగిపేట-అజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై, నూతన బ్రిడ్జి, నిర్మాణంతో పాటు, ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం, ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని, నీటిపారుదల శాఖ, (ఆర్ అండ్ బి ) శాఖల, అధికారులను మంత్రి ఆదేశించారు, ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే, మెదక్ జిల్లాలోని చిలిపిచేడ్ మండలం తోపాటు, సంగారెడ్డి జిల్లాలోని, అందోల్,హత్నూర, మండలాల ప్రజలు, జోగిపేటకు రాకపోకలు సాగించడానికి, సులువుగా ఉంటుందన్నారు, ఈ మార్గంలో బ్రిడ్జి తో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, అధికారులను మంత్రి ఆదేశించారు, జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ఇందుకు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని, మంత్రి అధికారులను ఆదేశించారు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా,త్వరితగతన రోడ్ల మరమ్మతులకు,చర్యలు, తీసుకోవాలన్నారు,మక్త క్యాసరం, రోడ్డు నిర్మాణం పనులు, కూసులూరు, గార్లపల్లి, రహదారి నిర్మాణం పనుల పురోగతి పై,మంత్రి అడిగి తెలుసు కున్నారు, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు, నియోజకవర్గంలో చేపట్టిన, రోడ్డు నిర్మాణం పనులు విస్తరణ, పనులు వేగవంతంగా,పూర్తి అయేలా చర్యలు తీసుకోవాలని, మంత్రి అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమములో (ఆర్ అండ్ బి )ఎస్ ఈ, వసంత్ నాయక్ ఏ, నర్సింలు, డి ఈ, రవీందర్, ఏఈఈ శశాంక్, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు....

## భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

## మంత్రి గడ్డం వివేకా స్వామి

వార్తా 2 లో

# నిర్దేశిత సమయంలో భూ సేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

చిన్న చిన్న కారణాలతో జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యం చేయొద్దు...

అభివృద్ధి కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే

భూ సేకరణ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది

అటవీ భూములకు పరిహారంగా ప్రత్యామ్నాయం భూ కేటాయింపు

భూ సేకరణ, పరిహారం పంపిణీలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై వేటు

సత్వర అనుమతుల కోసం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో త్వరలో భేటీ

జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

వార్తా 3 లో



# హైదరాబాద్ లో మరోసారి భారీ వర్షం - వరదలో కొట్టుకుపోయిన వాహనాలు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 22 )హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి మేఘావృతమైన ఆకాశంలో మధ్యాహ్నం తరువాత మబ్బులు కమ్ముకున్నాయి. మధ్యాహ్నం 3 తరువాత పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీవర్షం మొదలైంది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్ వర్షం పడుతోంది. పంజాగుట్ట, శ్రీకృష్ణనగర్‌లో రహదారిపై వరద ప్రవహిస్తోంది. పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేటలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వరద ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టిన హైడ్రా సిబ్బంది : ఈ వర్షాల కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం, రహదారిపై వరదతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. రాజ్‌భవన్ రహదారిలో మోకాళ్లలోతు వర్షపు నీరు చేరింది. రాజ్‌భవన్ రహదారిలో వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారు. అమీర్‌పేటలో మోకాళ్ల లోతు వర్షపు నీటిలో వాహనదారుల అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఆర్ నగర్, మైత్రివనం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో మోకాళ్ల లోతు వర్షపు నీరు చేరింది. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్?ఎంసీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టింది. హైదరాబాద్?లో మరోసారి భారీ వర్షం – పలుచోట్ల ట్రాఫిక్?కు అంతరాయం

వరదలో కొట్టుకుపోయిన ఆటో, ద్విచక్రవాహనాలు : బంజారాహిల్స్ రోడ్ నంబర్? 10లోని జారానగర్ కుంటను వరద ముంచెత్తింది. జారానగర్ కుంటలో పలు వాహనాలు కొట్టుకుపోయాయి. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో భారీగా వరద నీరు చేరింది. వరదలో ఆటో, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. వరద పోటెత్తడంతో వ్యాన్ డ్రైవర్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొట్టుకుపోతున్న వ్యాన్‌ను అతి కష్టం మీద డ్రైవర్ బయటకు తెచ్చారు. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో వరద ధాటికి గోడ కుప్పకూలింది. హకీంపేటలో వరద ధాటికి విద్యుత్ స్తంభం నేలకూలింది. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు : హైదరాబాద్? – విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దీంతో పెద్దఅంబర్‌పేట నుంచి ఎల్బీ నగర్?కు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు సైతం అవస్థలు పడుతున్నారు.

ఈ నెల 25, 26 న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం : ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఇవాళ ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో 25, 26

# ప్రజాబలం

23 సెప్టెంబర్ 2025 మంగళవారం

## గేమ్ ఛేంజర్ గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జిఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్భర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయ లోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు అందించింది. మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది. రాష్ట్రాల వారీగా అంచనాలు కూడా నివేదికలో పేర్కొంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ అంచనా ఆదాయం రూ.35,863 కోట్లుగా ఉండగా, జీఎస్టీ సవరణ అనంతరం రూ.52,622 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుందని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. అంటే, రూ.16,759 కోట్ల వరకూ ఆదాయం పెరగనుందని పేర్కొంది. తెలంగాణ విషయానికి వస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం రూ.42,075 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, సవరణ తర్వాత రూ.8,705 కోట్లు అదనంగా మొత్తం రూ.50,779 కోట్లు రావొచ్చని నివేదిక వెల్లడించింది. గతంలో జులై 2018, అక్టోబరు 2019లో రేట్లు తగ్గించినప్పుడు తాత్కాలికంగా 3-4% రాబడి తగ్గినా తర్వాత 5-6% వృద్ధితో రాష్ట్రాలకు మరింత ఆదాయం వచ్చిందని పేర్కొంది. మొత్తంగా రూ.లక్ష కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొంది. జీఎస్టీ వ్యవస్థ గిరాకీని పెంచడమే కాకుండా, పన్ను వ్యవస్థను సరళీకరించిందని తెలిపింది.గత ఎనిమిదేళ్ల జీఎస్టీ ఆదాయాన్ని విశ్లేషించినా అంత కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు కూడా పలురకాల పన్నులు ఎత్తేసి.. ఒకటే పన్ను అంటే ఆదాయం తగ్గుతుందని భయపడ్డారని గుర్తుచేశాయి. కానీ వాస్తవం వేరేగా ఉందని గణాంకాలు రుజువు చేశాయని తెలిపాయి. జీఎస్టీ ఆదాయ స్థిరీకరణకు కాస్త సమయం పట్టిందని, ఒక్కసారి జీఎస్టీ ఆదాయ స్థిరీకరణ జరిగిన తర్వాత.. పన్ను వసూళ్లు క్రమంగా పెరిగాయని విశ్లేషించాయి. ఇప్పుడు కూడా నష్టాలు, వాటిని పూడ్చుకోవడంపై పక్కా

## భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


### మంత్రి గడ్డం వివేకా స్వామి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 :** మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్, మండల తహసీల్దార్ వనజ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... జిల్లా ప్రజల సంక్షేమంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని,ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.15వ ఆర్థిక ప్రణాళికలో 1 కోటి 43 లక్షల రూపాయల నిధులతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సి.సి. రోడ్లు,మురుగు నీటి వ్యవస్థ నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.భీమారంలో 15 కోట్ల రూపాయలతో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.చెన్నూర్, కోటపల్లి మండలాలలో పంట సాగుకు అవసరమైన 500 టన్నుల యూరియా అదనంగా అందించడం జరుగుతుందని, రైతులు ముందస్తుగా రబీ కోసం కాకుండా అవసరం మేరకు యూరియా వినియోగించుకోవాలని తెలిపారు.రామగుండం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 10వేల కోట్ల రూపాయలతో ఎరువుల పరిశ్రమను తిరిగి ప్రారంభించడం జరిగిందని,ఆదిలాబాద్,వరంగల్,ఖమ్మం,కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో అవసరమైన యూరియా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.సింగరేణి సంస్థలో గత సంవత్సరం 4 వేల 800 కోట్ల రూపాయల లాభం రాగా ఈ సంవత్సరం 6 వేల 340 కోట్ల రూపాయలు లాభం వచ్చిందని, రెగ్యులర్ కార్మికులకు 34 శాతం బోనస్, ఒప్పంద కార్మికులకు 5 వేల 500 రూపాయల బోనస్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.మండల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సీజనల్ వ్యాధులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కృషి చేస్తామని,ఇందులో భాగంగా అవసరమైన ఫర్నిచర్, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నిపుణులైన వైద్యుల ద్వారా ప్రత్యేక వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండలంలోని 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వైద్యులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి' కి 156 విన్నపాలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 22, 2025: సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 156 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 66 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 90 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 28, ఎల్బీనగర్ జోన్ లో 15, సికింద్రాబాద్ జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 66 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 38, ఇంజనీరింగ్ 9, రెవెన్యూ 4, అడ్మిన్, విజిలెన్స్ విభాగాలకు 3 చొప్పున, యుబిడి విభాగానికి 2, ట్రాన్స్ పోర్ట్, ఎస్టేట్, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున విన్నపాలు రాగా, టెలిఫోన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.

జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, సి సి పి శ్రీనివాస్, విజిలెన్స్ డి.ఎస్.పి నర్సింహా రెడ్డి, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, ఇరిగేషన్ సిఈ నిత్యానంద, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

### డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 12,276 గుంతలను పూడ్చివేత

### ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 22: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

సెప్టెంబర్ 22 సోమవారం నాటికి నగరంలో మొత్తం 14,631 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 12,276 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 12,181 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 95 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

జోన్ల వారీగా వివరాలు:

ఎల్.బి.నగర్ జోన్‌లో 2,611 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

చార్మినార్ జోన్‌లో 1,976 గుంతలను పూడ్చడం జరిగింది.

ఖైరతాబాద్ జోన్‌లో 1,631 గుంతలను పూడ్చడం జరిగింది.

శేరిలింగంపల్లి జోన్‌లో 1,360 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

కూకట్‌పల్లి జోన్‌లో 2,040 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

సికింద్రాబాద్ జోన్‌లో 2,658 గుంతలను పూడ్చడం జరిగింది.

జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.



## ఆఫర్ ఓపెనింగ్ చేసిన మేయర్ నీరజ

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం ప్రముఖ గోల్డ్ కంపెనీ జోయాలు క్కాస్ లో మజూరిపై 50 శాతం ఆఫర్ ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనకొల్లు నీరజ సోమవారం ఓపెనింగ్ చేశారు. గోల్డ్,డైమండ్, ఆన్ కట్ డైమండ్స్, ప్రెషస్, ప్లాటినమ్ మరియు సిల్వర్ జూలరీ ల పైన 50 శాతం ఆఫర్ అక్టోబర్ 5వ తేదీ వరకు ఉంటుంది ఈ అవకాశం కస్టమర్స్ అందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జోయలుకాస్ మేనేజర్లు,సేల్స్ స్టాఫ్ భారీగా పాల్గొన్నారు

# గ్రాస్‌రూట్స్ అండ్ గ్రేస్:

# స్థానిక పాలనను పునర్నిర్మిస్తున్న ముస్లిం మహిళలు

భారతదేశం వంటి వ్యవసాయ సమాజాలలో అధికార రాజకీయాల గతిశీలతను గ్రాస్‌రీట్స్ ప్రజాస్వామ్యం నిర్ణయిస్తుంది మరియు మహిళల భాగస్వామ్యం బలమైన నిర్ణయాధికారీ, భారత ప్రజాస్వామ్యం యొక్క హృదయం మరియు ఆత్మ అక్కడే ఉంది.

భారతదేశ స్థానిక నిర్మాణాలతో ఎక్కువగా అనుసంధానించబడిన పార్టీ లేదా నాయకుడికి కేంద్రంలో అధికారాన్ని నియంత్రించే ఉత్తమ అవకాశం ఉందని రాజకీయ శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ఓటర్లుగా, ప్రచారకర్తలుగా లేదా అభ్యర్థులుగా మహిళలు ఎన్నికల ప్రక్రియలలో, ముఖ్యంగా స్థానిక స్థాయి ఎన్నికలలో అంతర్భాగంగా ఉంటారు.

గత 15 సంవత్సరాలు దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. గ్రామ స్థాయి పార్టీ కార్యకర్తలకు, ముఖ్యంగా మహిళలకు, ప్రేరణ కార్యక్రమాలు, కమ్యూనికేషన్ మార్గాలు మరియు సహకార నాయకత్వం ద్వారా చేరువ కావడం భవిష్యత్ రాజకీయ వ్యూహాలకు ఒక బ్లూప్రింట్గా మారింది. ఈ విధానం ఇప్పుడు రాష్ట్ర మరియు జాతీయ పార్టీలలో సర్వసాధారణం.

ఇటువంటి కనెక్టివిటీ పార్టీలు ప్రజల సంరక్షకులుగా ఇమేజ్ను నిర్మిస్తుంది, అధికారంపై వారి పట్టును చట్టబద్ధం చేస్తుంది. ఈ కనెక్టివిటీ యొక్క కేంద్ర అంశం ఏమిటంటే, మహిళలు స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి మరియు అట్టడుగు స్థాయి నుండి ప్రభావ స్థానాలకు ఎదగడానికి వీలు కల్పించే బహిరంగ ఎన్నికల స్థలం. ముఖ్యంగా ముస్లిం మహిళలు, సైద్ధాంతిక లేదా మతపరమైన విభజనల కంటే సమాజ సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాలనను పునర్నిర్మించడానికి ఈ రాజకీయ స్థలాన్ని ఉపయోగిస్తున్నారు. చాలామంది పార్టీలలో చేరతారు లేదా స్వతంత్రంగా పోటీ చేస్తారు, సమాజం యొక్క ఇమేజ్ను మార్చడానికి రాజకీయ కథనాన్ని నడిపిస్తారు.

ప్రభుత్వం, ఉజ్వల యోజన, గరీబ్ కళ్యాణ్, కృషి సించాయ్ యోజన, అటల్ పెన్షన్ యోజన, జన్ ధన్ యోజన, నారీ శక్తి పురస్కార్ పథకం మరియు స్వయంసిద్ధ పథకం వంటి సంక్షేమ పథకాల ద్వారా, ఎన్నికల రాజకీయాలతో సహా ముస్లిం మహిళలు నిర్ణయం తీసుకోవడంలో పాల్గొనడానికి మార్గాలను సృష్టించింది. ఈ కార్యక్రమాలు ఎన్నికల పనితీరును పెంచాయి, అట్టడుగు రాజకీయాలు పార్టీ యొక్క నిజమైన ఓటు స్థావరాన్ని ఎలా రూపొందిస్తాయో ప్రతిబింబిస్తాయి. ఇటీవలి సంవత్సరాలలో, ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీలను చేరుకోవడం ద్వారా అట్టడుగు రాజకీయాలను మరింత కలుపుకునేలా చేయడంలో గణనీయమైన శక్తిని పెట్టుబడి పెట్టింది. పస్మాండ ప్రచారం మరియు ముస్లిం మహిళల ఓటు స్థావరం ప్రధాన ఉదాహరణలు, ముస్లిం మహిళలు సంస్థలను యాక్సెస్ చేయడానికి మరియు పాలనను ప్రభావితం చేయడానికి అవకాశాలను అందిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు మరియు ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ముస్లిం మహిళలు అట్టడుగు స్థాయిలో పాలనను ఎలా పునర్నిర్మిస్తున్నారో ఈ వ్యాసం పరిశీలిస్తుంది. ఉత్తరప్రదేశ్లో 2023లో జరిగిన పట్టణ స్థానిక ఎన్నికలు ఈ ధోరణిని హైలైట్ చేశాయి. రాజకీయ పార్టీలు గతంలో కంటే ఎక్కువ మంది ముస్లిం అభ్యర్థులను బరిలోకి దింపాయి.

వీరిలో 61 మంది విజయం సాధించారు, దీనికి కారణం పస్మాండ గ్రూపులు మరియు మహిళా ఓటర్లలో మంచి ఆదరణ లభించడమే. సహారన్పూర్లోని చిల్కానా నగర్ పంచాయతీలో, ఫుల్ బానో చైర్పర్సన్ పదవిని గెలుచుకున్నారు పశ్చిమ యుపిలో స్థానిక బోర్డులకు ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న అనేక మంది ముస్లిం మహిళలలో ఒకరు. ఈ విధానం అసమానంగా ఉంది మరియు ముస్లిం పంచాయతీలు నేతృత్వంలోని ప్రాధాన్యత సూచిస్తున్నాయి. మహిళల పారిశుధ్యం టుంబాలకు ముఖ్యంగా ఇస్తున్నాయని నేతృత్వంలోని మహిళల ప్రత్యేక అధ్యయనాలు బీహార్ లో మరో ఆసక్తికరమైన కేసు ఉంది. పంచాయతీ ప్రతినిధులలో మహిళలు నామినేషన్లలో తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ మరియు ప్రచారంలో వారు సహేళను ఎదురటీవలిన ఎన్నికలు ముస్లిం మహిళలు ఎన్నికల విజయం కోసం నెట్వర్కు మరియు స్వయం సహాయక బృందాలను ఉపయోగించుకుంటున్నారని చూపించాయి. రాష్ట్రంలో ఇప్పటికే మహిళా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండటం ముస్లిం మహిళల లాభాలను ప్రత్యేకంగా చూపిస్తుంది.

అస్సాంలో, ముఖ్యంగా దిగువ మరియు దక్షిణ జిల్లాల్లో, చాలా మంది ముస్లిం మహిళలు పార్టీ చిహ్నాలు లేకుండా పంచాయతీ ఎన్నికలలో పోటీ చేశారు, గుర్తింపు మరియు మద్దతు కోసం కుటుంబ నెట్వర్క్లపై ఆధారపడ్డారు. పరిమిత ప్రజా స్పందన ఉన్న గృహిణులు ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నందున ఇది ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది. "చార్" ప్రాంతాలలో, చాలా మంది మొదటిసారి మహిళా అభ్యర్థులు పోటీ చేసి గెలిచారు, వారి విజయాన్ని ముస్లిం మహిళా ఓటర్ల మద్దతుకు ఘనత ఇచ్చారు. ప్రపంచంలోని అతిపెద్ద మహిళా సమిష్టిలలో ఒకటైన కేరళ కుటుంబంశ్రీ కూడా రాజకీయ భాగస్వామ్యానికి ఒక వేదికగా మారింది. 2020 స్థానిక ఎన్నికలలో, 16, 965 మంది సభ్యులు పోటీ చేశారు మరియు 7,071 మంది గెలిచారు: స్థానిక ప్రతినిధులలో దాదాపు మూడింట ఒక వంతు మంది కుటుంబంశ్రీ సభ్యులు. ముస్లింలు అధికంగా ఉండే మలప్పురంలో, ముస్లింలు జనాభాలో 70% ఉన్నారు, స్థానిక సంస్థలు, వార్డు కార్యాలయాలు మరియు పొరుగు సమూహాలలో మహిళా ప్రాతినిధ్యం ఒక ప్రమాణంగా మారింది– ఇది సంప్రదాయవాద గృహాల నుండి మొదటి తరం ప్రవేశకులకు ఒక వేదికను అందిస్తుంది.

రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద, ఎన్నికైన మహిళా ప్రతినిధులకు నాయకత్వం మరియు నేపథ్య మాడ్యూళ్ళకు కేంద్రం నిధులు సమకూరుస్తుంది.

మార్చి 8, 2025న, "మహిళలకు అనుకూలమైన గ్రామ పంచాయతీలను" ప్రోత్సహించడానికి ప్రత్యేక గ్రామ సభలు జరిగాయి.

UNFPA భాగస్వామ్యంతో పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ శిక్షణ కంటెంట్ మరియు మాస్టర్ ట్రైనర్లను ట్రైన అభివృద్ధి చేసింది. మహిళలు సమిష్టి డిమాండ్లను వ్యక్తీకరించడానికి వీలుగా మహిళా సభలు–మహిళలకు మాత్రమే సమావేశాలను సంస్థాగతీకరించడానికి ప్రభుత్వం రాష్ట్రాలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. ముస్లిం మహిళలు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, సాధికారత పొందడానికి మరియు వారి భవిష్యత్తుకు క్యూరేటర్లుగా ఎదగడానికి ఇటువంటి వేదికలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

స్థానిక సంస్థలలోకి ముస్లిం మహిళల ప్రవేశం భారతదేశ అట్టడుగు రాజకీయాలలో ఒక గణనీయమైన మార్పు అని, ప్రతీకాత్మక వసతి కాదని ఈ ఆధారాలు చూపిస్తున్నాయి. రిజర్వేషన్లు, పార్టీ ప్రచారం మరియు పంచాయతీ రాజ్ కింద కొత్త వేదికల ద్వారా ప్రారంభించబడిన ఈ మహిళలు భాగస్వామ్యాన్ని స్పష్టమైన ప్రజా ప్రయోజనాలుగా మారుస్తున్నారు.

ఈ సంస్థాగత మద్దతు కొనసాగితే, మహిళలకు సాధికారత కల్పిస్తుంది, స్థానిక ప్రకృతి దృశ్యాన్ని మారుస్తుంది మరియు భారతదేశ అట్టడుగు ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ ఉదాహరణగా ధైర్యపరుస్తుంది.

# నిర్దేశిత సమయంలో భూ సేకరణ, పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని తాము నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారంటూ ఎన్‌హెచ్ఏఐ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకే సారి పంపాలని అధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు.

అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాని సీఎం కోరారు... భారత్ ఫ్యూచర్ సిటీ–అమరావతి–మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్–విజయవాడల మధ్య 70 కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు సరకు రవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని పేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తక్షణమే రంగంలోకి దిగి పీఎం గతిశక్తి లేదా మరే పథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటుందని.. లాభసాటి మార్గమని సీఎం అన్నారు.

హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల–మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు.

మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్–దియోనుగూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా (%జశీఏజూవ్వత్ చాబ్త్రశీతీఈఎ టశీతీ ఝఖఅఎ చాఎనబఅఞ్అశీఅ%) నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులు త్వరగా చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణలో ఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు కాలాకు జాబితాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని సీఎం హెచ్చరించారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు.

దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు.

ఈ విషయంలో అవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టం అమలు చేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ప్లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్ లేకపోవడంతో అనుమతులు ఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.

ఈ విషయంలో అవసరమైన వ్యయం భరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో చొరవ చూపి అటవీ అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణకు సీఎం సూచించారు.

తమ కార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించినందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

# మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం ,,?

అమరావతి సెప్టెంబర్ 22, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి ఛైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? ఛైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. ఛైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. ఛైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జూకీయ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి ఛైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే ఛైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు కూటమి పార్టీలో చేరారు. ఇదివరకే జయ మంగళం వెంకటరమణ జనసేనలో చేరారు. జాకీయా ఖానం, పోతుల సునీత బిజెపిలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రీ పద్మశ్రీ టిడిపిలో చేరారు. దీంతో కోర్టు ఏదో ఒక తీర్పు ఇస్తుందన్న నేపథ్యంలోనే వీరంతా ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.ఒకవేళ వీరి రాజీనామాలు ఆమోదం పొందితే మాత్రం వెనువెంటనే కూటమి మండలి ఛైర్మన్ మూసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్సీలు చాలామంది కూటమికి అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వాస్తవానికి 2028 వరకు మోసేన్ రాజు ఎమ్మెల్సీ పదవి ఉంది. అప్పటివరకు ఆయన ఛైర్మన్గా కొనసాగే పరిస్థితి ఉండేది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మోసేన్ రాజు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఆయనపై అవిశ్వాసం పెట్టి తొలగించేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు



విజయవాడ, సెప్టెంబర్ 22, టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా? ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా? లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా? అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపో?యినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు. . బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నారు. వెంటనే అధికారులు ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.

**వివాదం ముగిసినట్లేనా**

ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నోత్తరాల సమయంలో చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై బొండా ఉమా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు పవన్ పై తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అసలు బొండా ఉమా ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేయవలసి వచ్చిందో పూర్తి స్థాయి విచారణకు పవన్ సిద్ధమయ్యారనే ప్రచారం సాగింది. ఈ ఎపిసోడ్ ను సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లాలని పవన్ అధికారులకు సూచించారని ప్రచారం జరిగింది. ఈ తరుణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని పొగుడుతూ బొండా ఉమా ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు పెట్టారు. 'అసెంబ్లీలో ప్రస్తావించిన సమస్యను విని తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు నా ధన్యవాదాలు. ప్రజా సమస్యలపై ఇంత వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడం మీలో ఉన్న సేవా తపనకు నిదర్శనం. ఇలాంటి నాయకత్వం వల్లే ప్రజల్లో మీపై మరింత గౌరవం, విశ్వాసం, మంచి పేరు పెరుగుతోంది' అని బొండా ఉమా ట్వీట్ పెట్టారు. వివాదం ముగిసినట్లేనా? బొండా ఉమా కాలుష్య నియంత్రణ మండలి పనితీరుపై లేవనెత్తిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభలో సమాధానం ఇచ్చారు.

ఈ వీడియోను డిప్యూటీ సీఎం అధికారిక ఖాతాలో పోస్టు చేశారు. వీడియోపై స్పందిస్తూ?అసెంబ్లీలో తాను ప్రస్తావించిన సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించిన డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు అని బొండా ఉమా ట్వీట్ చేశారు.

దీంతో వివాదం ముగిసినట్లేనని పలువురు నెటిజన్లు ట్వీట్లు చేస్తు?న్నారు. బొండా ఉమాపై జనసైనికులు ఫైర్. విజయవాడలోని ఓ పరిశ్రమ వల్ల కాలుష్యం జరుగుతోందని, దానిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దృష్టికి తీసుకెళ్తే స్పందించలేదని ఎమ్మెల్యే బొండా ఉమా శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

పవన్ కల్యాణ్ కూడా అందుబాటులో ఉండడంలేదని అన్నారు. దీంతో జనసైనికులు హర్ట్ అయ్యారు. ఉదయం నుంచి బొండా ఉమాపై ఎక్స్ వేదికగా సెటైర్లు మారుమోగాయి. దీంతో డ్యామేజ్ కంట్రోల్ కు దిగిన బొండా ఉమా.. పవన్ పై పొగడ్తలు కురిపించారు

# వైసీపీకి మరో తలనొప్పి

## పరకామణి నుంచి నోట్లు అవుట్

తిరుమల, సెప్టెంబర్ 22, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. భానుప్రకాష్ రెడ్డి, శ్రీవారి హుండీ డబ్బు లెక్కించే విభాగం పరకామణిలో రూ.100 కోట్లకు పైగా దొంగతనం జరిగినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 ఏప్రిల్‌లో జరిగిన ఒక చిన్న దొంగతనం ద్వారా బయటపడిన ఈ కుంభకోణం, గత వైఎస్ఆర్‌సీపీ హయాంలో కుట్రగా భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. భానుప్రకాష్ రెడ్డి ఆరోపణల ప్రకారం, 2023 ఏప్రిల్ 29న టీటీడీ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ విభాగం సిబ్బంది, పెద్ద జీయర్ మఠంలో క్లర్క్‌గా పని చేసే సి.వి. రవి కుమార్‌ను రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. పరకామణి హాల్‌లో శ్రీవారి హుండీ దానాలు లెక్కించే పనిలో మఠం ప్రతినిధిగా ఉన్న రవి కుమార్, విదేశీ కరెన్సీ 900 డాలర్లు, సుమారు రూ.72,000 ను తన ఇన్నర్ వేర్‌లో దాచుకుని బయటకు వెళ్తుండగా తనిఖీల్లో పట్టుబడ్డాడు. వెంటనే తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మే 30, 2023కి చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. తిరుపతిలోని ఎఎ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో విచారణ జరిగింది.అయితే మే 19, 2023కి రవి కుమార్ చెన్నై, తిరుపతిలోని 7 ప్రధాన ఆస్తులను టీటీడీకి రాసిచ్చారు. వీటి విలువ కోట్లలో ఉంటుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 9, 2023న లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని కేసు క్లోజ్ అయింది. ఈ ప్రాసెస్ టీటీడీ లా డిపార్ట్‌మెంట్ ద్వారా కాకుండా, మాజీ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ చేత జరిగింది. తాను పోలీసు అధికారుల ఒత్తిడికి లొంగి ఈ రాజీ చేశానని సతీష్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడు. ఓ చిన్న క్లర్క్ కు కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వస్తాయని దీని వెనుక పెద్ద ముఠా ఉందని భానుప్రకాష్ రెడ్డి అంటున్నారు. రవికుమార్ ఆస్తులు కొన్నింటిని టీటీడీకి రాసిచ్చి.. వందల కోట్ల ఆస్తులు వైసీపీ నేతలు రాయించుకున్నారన్న ఆరోపణలు చేస్తున్నారు. నారా లోకేష్ కూడా ఈ అంశంపై స్పందించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు.. అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ.. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసినా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారని.. నిందితులే పాపాల చిట్టా విప్పబోతున్నారని ప్రకటించారు.

# జగన్ కు మాస్ ర్యాగింగ్

విజయవాడ, సెప్టెంబర్ 22, అసెంబ్లీ సమావేశాలకు రాను, రాబోను అని జగన్ ఖరాఖండిగా చెప్పేశారు. ప్రతిపక్ష నేత హోదా అనేది కేవలం ఒక సాకు మాత్రమే. అసెంబ్లీకి వస్తే 164మంది ఎమ్మెల్యేల మధ్య 11మందితో తాను నెగ్గుకు రాలేనని జగన్ కి తెలుసు. అందుకే జగన్ అసెంబ్లీకి మొహం చాటేశారు. మరి కూటమి ఊరుకుంటుందా. సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగిస్తోంది. తొలి సమావేశాల్లో రఘురామకృష్ణంరాజు, జగన్ చెవిలో అసెంబ్లీకి రావాలని ప్రేమగా చెప్పారు. జగన్ కుదరదన్నారు. ఇప్పుడు అనర్హత వేటు అంటున్నారు.

దీనికి కూడా జగన్ ఒక లాజిక్ రెడీగా పెట్టుకున్నారు. అయితే కూటమి నేతలు ఓ పట్టాన ఈ విషయాన్ని వదిలిపెట్టడం లేదు. పదే పదే జగన్ అసెంబ్లీకి రావాల్సిందేనంటూ రోజుకొకరు మీడియా ముందుకొచ్చి విమర్శిస్తున్నారు. ఈ మాస్ ర్యాగింగ్ ని జగన్ తట్టుకోగలరా? జగన్ చిన్నపిల్లాడా? అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అని అనాలనేది చాలామంది కల అని, అయితే జగన్ పుణ్యమా అని ఆ కల వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు లేదని ఎద్దేవా చేశారు మంత్రి వంగలపూడి అనిత. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, ఆ వేదికను వాడుకోకపోవడం, తనతోటి గెలిచిన ఎమ్మెల్యేలను కూడా ఆవైపు వెళ్లొద్దని చెప్పడం సరికాదన్నారు. ఇక ప్రతిపక్ష నేత హోదాపై కూడా మంత్రి సెటైర్లు పేల్చారు. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారం చేస్తున్నారని, అదేమైనా చాక్లెట్టా, బిస్కెట్టా అని ప్రశ్నించారు. అది కూడా కరెక్టేకదా.. గత అసెంబ్లీ నుంచి చంద్రబాబు వెళ్లిపోయిన సందర్భాన్ని ఇటీవల వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అయితే చంద్రబాబు తానొక్కరే అసెంబ్లీనుంచి వెళ్లిపోయారని తన ఎమ్మెల్యేలను మాత్రం అసెంబ్లీకి వెళ్లాలనే చెప్పారన్నారు అనిత. మరిప్పుడు జగన్ చేస్తున్నదేంటని ఆమె ప్రశ్నించారు.

జగన్ తనతోపాటు గెలిచిన మిగతా ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి వెళ్లొద్దని చెబుతున్నారని, ఇదెక్కడి లాజిక్ అని నిలదీశారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగదని, వైసీపీ బ్యాచ్ అంతా రాజీనామా చేసి వెళ్లినా నష్టమేమీ లేదన్నారు అనిత. ఉప ఎన్నికలు జరిగితే వారు కూడా ఓడిపోతారని కౌంటర్ ఇచ్చారు. అనర్హత వేటు? అనర్హత వేటు నిబంధనపై జగన్ అమాయకంగా మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చదివితే అనర్హత వేటు గురించి ఏం రాసి ఉందో అర్థమవుతుందని జగన్ కి ఆయన సూచించారు. ఒకవేళ అది జగన్ కు అర్థం కాకపోతే న్యాయవాదులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చని అన్నారు యనమల. అసెంబ్లీ రూల్స్.. తాజాగా అసెంబ్లీ రూల్స్ ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మరోసారి జగన్ కి గుర్తు చేశారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలందరూ ఆ రూల్స్ ని పాటించాలని సూచించారు. అసెంబ్లీలో పార్టీలకు ఎంత సమయం కేటాయించాలనేది వారి బలాబలాలపై ఆధారపడి ఉంటుందని, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేకి కూడా మాట్లాడేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. మొత్తమ్మీద జగన్ అసెంబ్లీకి రావాలని కూటమి నేతలు కోరుకుంటున్నట్టు తెలుస్తోంద. అప్పట్లో చంద్రబాబుని ఇబ్బంది పెట్టినట్టే జగన్ ని కూడా ఇరుకున పెట్టాలనేది వారి ఆలోచన. అయితే జగన్ తెలివిగా తప్పించుకుంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా పేరు చెప్పి అసెంబ్లీకి ఎగనామం పెట్టారు.

# నూజివీడులో ఘనంగా 69వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు

నూజివీడు పట్టణంలో 69వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నేటి నుండి 11 రోజులపాటు 11 అవతారాల్లో దర్శనం ఇవ్వనున్న శ్రీ కోటా మహిషాసుర మర్దిని అమ్మవారు.నూజివీడు పట్టణ నడిబొడ్డులో వేంచేసి ఉన్న శ్రీ కోట మహిషాసుర మర్దిని అమ్మవారు మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు.ఈ ఆలయం పూర్వం జమిందారుల కాలంలో నిర్మించినదని శత్రు రాజుల దండయాత్రకు వచ్చినప్పుడు ఈ అమ్మవారు జమిందారులకు సాంకేతాలు పంపేదని భక్తుల ప్రగాఢ నమ్మకం.నేడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏదైనా కోరిక కోరితే తప్పకుండా అమ్మవారు తీరుస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

# పినపాక ఏజెన్సీలో హైఅలర్ట్



భద్రాద్రి కొత్తగూడెం పినపాక ఏజెన్సీ ప్రాంతంలో హై అలర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీ వారోత్సవాల నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నారు. జిల్లా సరిహద్దు అటవీప్రాంతంలో కూంబింగ్ జరుపుతున్నారు. కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో అడవులను జల్లెడ పడుతున్నారు.

## టికెట్ కౌంటర్ లోనే మద్యం తాగిన సిబ్బంది

పెద్దపల్లి జిల్లా ఓదెల రైల్వే స్టేషన్లో ఆదివారం సౌత్ సెంట్రల్ రైల్వే సిబ్బంది టికెట్ కౌంటర్లోనే మద్యం తాగుతూ కెమెరాకు చిక్కినట్లు స్థానికులు తెలిపారు. బాధ్యులను పట్టుకోవడానికి ప్రయత్నించినా వారు తప్పించుకున్నారు. ప్లాట్ఫాంలో లైటింగ్ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఈ చర్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ముందు కారు బీభత్సం

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆదివారం రాత్రి ఓ కారు వేగంగా వచ్చి ఆంధ్రా బ్యాంక్ ముందున్న కాంక్రీట్ జెర్సీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం జెర్సీలో ఇరుక్కుపోయింది. స్థానికులు కారును బయటకు తీయగా, డ్రైవర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ముందు నుంచి రాంగ్ రూట్లో పరారయ్యాడు.

## విజయవాడ ఉత్సవ్ సెలబ్రేషన్స్...

### మైలవరంలో "విజయవాడ ఉత్సవ్" పై అవగాహన కార్యక్రమం...

మైలవరం... ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం, మైలవరం పట్టణంలో విజయవాడ ఉత్సవ్ సెలబ్రేషన్స్ పై అవగాహన కల్పిస్తూ మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంట్ మెంబర్ కేశినేని శివనాథ్ ( చిన్ని) పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ అనేది దేశానికే ఆదర్శమని, ఇటువంటి ప్రతిసాత్మకమైన కార్యక్రమాన్ని మన విజయవాడ ప్రాంతంలో నిర్వహించడం గొప్ప విషయం అని తెలియజేస్తూ, స్థానిక శాసనసభ్యులు కార్యాలయం వద్ద, పంచాయతీ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, డౌన్ సెంటర్ వద్ద, ఆల్ఫా సెంటర్ వద్ద డాన్స్ కార్యక్రమం నిర్వహించి, విజయవాడ ఉత్సవ్ సెలబ్రేషన్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## డెలివరీ బాయ్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 22 : రోడ్డు ప్రమాదంలో ఫుడ్ డెలివరీ బాయ్ మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెళ్లకూరు మండలం పుల్లూరు గ్రామానికి చెందిన ముని రెడ్డి (55) శ్రీకాళహస్తిలో గత 12 ఏళ్లుగా నివాసం ఉంటూ ఒకవైపు వ్యవసాయం చేసుకుంటూ మరోవైపు డెలివరీ బాయ్ గా పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు.విధుల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని అమర జ్యోతి కళ్యాణమండపం ఎదురుగా రాత్రి 10:50 - 11:00 నిమిషాల సమయంలో ఫుడ్ డెలివరీ ఇవ్వడానికి తన ద్విచక్ర వాహనం లో ఎస్కే ఫుడ్ రెస్టారెంట్ కి క్రాస్ చేసే సమయంలో గూడూరు నుంచి తిరుపతికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో మునిరెడ్డి కి తీవ్ర గాయాలైనాయి.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## బ్లడ్ గ్రూప్ మార్చి రక్తం ఎక్కించిన ఘటనలో రోగి జ్యోతి పరిస్థితి విషమం

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది. జ్యోతి అనే రోగికి ఓ ? పాజిటివ్కు బదులు బీ పాజిటివ్ బ్లడ్ ఆసుపత్రి సిబ్బంది ఎక్కించారు. దాంతో రోగి పరిస్థితి విషమిస్తుందని, ఆమె ప్రాణాలకు భరోసా ఇవ్వలేమని వైద్యులు చేతులెత్తేసారు. తమ వద్ద ట్రాన్స్ఫ్యూషన్ విభాగం లేదని, జ్యోతిని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని కుటుంబసభ్యులకు తెలిపారు. తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, తన భార్యను కాపాడాలని భర్త రాజు వేడుకుంటున్నాడు.కాజీపేట మండలం అయోధ్యపురానికి చెందిన జ్యోతి తెల్ల, ఎర్ర రక్తకణాలు, ప్లేట్లేట్స్ సంఖ్య తగ్గడంతో ఆసుపత్రిలో చేరింది.

## నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రులు..

### బాలాత్రిపురసుందరిగా దుర్గమ్మ తొలి దర్శనం

విజయవాడ ఇంద్రకీలాద్రిలో సోమవారం నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. తొలిరోజు బాలాత్రిపురసుందరిగా కనకదుర్గమ్మ దర్శనమిచ్చారు. భక్తుల భద్రత కోసం ఈ ఏడాది సరికొత్త ఫ్రేమ్ మోడల్ క్యూలైన్లు ఏర్పాటు చేసారు. క్యూలైన్లలో ప్రతి 50 మీటర్లకు అత్యవసర ద్వారాల ఏర్పాటు చేసారు. రూ. 500 దర్శన టికెట్ రద్దు చేసారు. ఆరు వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

# బతుకమ్మ ఆడుతూ గుండెపోటుతో మహిళ మృతి



మహబూబాబాద్ బతుకమ్మ ఆడుతూ గుండెపోటుతో మహిళ మృతిమహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో పండుగపూట విషాదం నెలకొంది. ఎంచగూడెం గ్రామానికి చెందిన మౌనిక(32) బతుకమ్మ ఆడుతూ గుండెపోటుతో మరణించింది. ఆదివారం ఉదయం నుంచి ఇద్దరు కూతుర్లు, కొడుకుతో కలిసి ఎంతో ఆనందంగా పూలను తెచ్చి బతుకమ్మ పేర్చింది. సాయంత్రం స్థానికంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొని పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది.

# హాట్ టాపిక్ గా కవిత వ్యాఖ్యలు



హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు.. మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావు గురించి ఆమె చేసిన ఆరోపణలు, అలాగే తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై వెల్లడించిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. హరీష్ రావుపై ఆరోపణలు. శనివారం మీడియాతో మాట్లాడిన కవిత, హరీష్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారీ అవినీతి చోటుచేసుకుందని ఆమె నేరుగా ఆరోపించారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ప్రస్తావిస్తూ.. 2016లోనే నేను కేటీఆర్‌ను ఈ విషయంలో అలర్ట్ చేశాను, అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను అప్పుడే సమస్యలను చూపించినా, నిర్ణయాలు మాత్రం పూర్తిగా కేసీఆర్ పరిధిలోనే జరిగాయని అన్నారు. ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారనే విషయాన్ని కూడా గుర్తుచేశారు. హరీష్ రావుపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి విభేదాలు లేవని. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తప్ప మరే విషయంలోనూ నాకు ఆయనపై కోపం లేదు అని చెప్పి, తన విమర్శలు పూర్తిగా పరిపాలనా విధానాలకే సంబంధించినవని వివరించారు. కొత్త పార్టీపై కవిత వ్యాఖ్యలు. ఇటీవలి కాలంలో కవిత కొత్త పార్టీ స్థాపనపై చర్చలు ఎక్కువయ్యాయి. దీనిపై ఆమె క్లారిటీ ఇస్తూ కొత్త పార్టీ పెట్టాలా లేదా అనే అంశంపై నేను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అని చెప్పారు. రాజకీయంగా తన తదుపరి అడుగులపై అన్ని వర్గాల వారితో చర్చలు జరుపుతున్నానని వివరించారు. ఒక వర్గం కోసం కాదు.. ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నాను.. బీసీ సమస్య నా మనసుకు దగ్గరైంది.. ప్రస్తుతం ఫ్రీ బర్డ్?ని.. నా ద్వారాలు తెరిచె ఉన్నాయి.. చాలా మంది వచ్చి నన్ను కలుస్తున్నారు.. నాతో టచ్?లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్ట్ చాలా పెద్దిది అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె తన తండ్రి కేసీఆర్ విధానాన్ని గుర్తు చేశారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారు. ప్రస్తుతం నేనూ అదే చేస్తున్నాను అని చెప్పారు. అంటే త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం కంటే, పరిస్థితులను సమీక్షించి తర్వాతే నిర్ణయం తీసుకుంటానని ఆమె అర్థం చేశారు. కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలేదని స్పష్టం. కవిత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాన్ని పూర్తిగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన నాకు అస్సలు లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేనూ కాంగ్రెస్‌లో ఎవరినీ అప్రోచ్ కాలేదు అని ఆమె స్పష్టంగా చెప్పారు. సస్పెన్షన్ అంశంపై వ్యాఖ్య. తండ్రి పార్టీ నుండి సస్పెండ్ అయిన తన పరిస్థితిని గుర్తుచేసుకుంటూ, తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేనే అని అన్నారు. ఈ వ్యాఖ్య ద్వారా కుటుంబ రాజకీయ పరిణామాల్లో తనకు ఎదురైన కష్టాలను గుర్తు చేస్తూనే, ఆ అనుభవం తనను మరింత బలపరిచిందని సూచించారు. రాజకీయ పరిశీలన. కవిత తాజా వ్యాఖ్యలు రాజకీయ రంగంలో.. అనేక ప్రశ్నలను తెచ్చాయి. హరీష్ రావుపై అవినీతి ఆరోపణలు చేయడం ఒకవైపు బీఆర్ఎస్‌లో ఉన్న పాత విభేదాలను మళ్లీ తెరమీదకు తెచ్చింది. మరోవైపు కొత్త పార్టీ అంశంపై స్పష్టత ఇవ్వకుండా ఉంచడం, ప్రజలతో, మీడియాతో చర్చల్లో తన ప్రాధాన్యతను నిలుపుకోవడానికి ఒక వ్యూహంగా కనిపిస్తోంది. మొత్తానికి, కవిత వ్యాఖ్యలు ఒక వైపు బీఆర్ఎస్‌లోని అంతర్గత రాజకీయాలను కదిలిస్తే, మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో తన స్వంత స్థానం ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్న సంకేతాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే నెలల్లో ఆమె తీసుకునే నిర్ణయాలు రాజకీయ సమీకరణాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ రాజకీయాల్లో ఏం జరగబోతోంది? ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతవరకు వచ్చింది? మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా మారిందా? ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెయ్యబోతోంది? ఈ కేసును సీబీఐకి ఇవ్వనుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ నుంచి సీబీఐకి మరో కేసు బదిలీ కానుందా? ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించింది సిట్. సీబీఐ రంగంలోకి దిగితే వేగంగా దర్యాప్తు జరగడం ఖాయమని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేయడంతో అధికారులు సహకరించలేదని, అదే సీబీఐ అయితే కచ్చితంగా ఈ కేసు కొలిక్కి వస్తుందని అంటున్నారు. దీనిపై ఈ వారం లేకుంటే వచ్చేవారంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే అప్పటి ప్రభుత్వ పెద్దలకు కష్టాలు తప్పవని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో జడ్జిలు, రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. చాలామంది సిట్ ముందుకు వచ్చి చెప్పాల్సినవన్నీ చెప్పారు. ఇప్పుడు ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఓపెన్ గా చెబుతున్నారు. అదే సీబీఐకి అప్పగిస్తే ఏ సమస్యా ఉండదని కొందరు అధికారుల మాట.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐకి అప్పగించవచ్చని అంటున్నారు. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకోవడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. దీనిపై నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం మొదలైంది. ఈ కేసులో సీబీఐ దిగితే పార్టీ పనైపోయినట్టేనని అంటున్నారు. రానున్నరోజుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసుపై ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందో చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి సీబీఐకి మరో కేసు! ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించిన సిట్. కేసుకు సంబంధించి పలువురిని విచారించిన సిట్. ఇప్పటికే కాళేశ్వరం కేసుని సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

# వ్యూహం మారుస్తున్న చంద్రబాబు

గుంటూరు, సెప్టెంబర్ 22, శాసనమండలి సభ్యుల విషయంలో టీడీపీ ఇక ఎక్కువ కాలం వెయిట్ చేసే అవకాశం కనిపించడం లేదు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది మందికి పైగానే వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీకి రాజీనామా చేశారు. అయితే శాసనమండలి ఛైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించలేదు. దీంతో శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉండటంతో వాయిస్ రెయిజ్ చేస్తుంది. శాసనమండలిని స్థంభింప చేస్తుంది. శాసనసభకు గైర్హాజరవుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు, శాసనమండలి విషయానికి వచ్చే సరికి సభకు హాజరై అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజీనామాలు ఆమోదం పొందితే తిరిగి ఎన్నికయ్యేది కూటమి పార్టీలకు చెందిన వారే. దాదాపు పదిహేను నెలల పాటు శాసనమండలి ఛైర్మన్ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదిస్తారని కూటమి పార్టీలు భావించాయి. కానీ ఛైర్మన్ నిర్ణయం కావడంతో రాజీనామాలపై ఏం చేయలేని పరిస్థితి. ఇప్పటికి మండలిలో వైసీపీకి సభ్యుల బలం ఎక్కువగా ఉంది. బిల్లుల విషయంలో ఇప్పటి వరకూ ఇబ్బందులు కలగకపోయినా.. వాదనలు, విమర్శల విషయంలో వారిదే పై చేయి అవుతుంది. మండలి సమావేశాలు వాయిదా పడుతున్నాయి. దీంతో కూటమి పార్టీలు ఇక లాభం లేదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్సీలను అధికారికంగా తమ పార్టీలో చేర్చుకుని మండలిలో కొంత బలం పెంచుకునే ప్రయత్నం మొదలు పెట్టింది.. పోతుల సునీత, జకియా ఖానమ్ లు బీజేలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, కల్యాణ చక్రవర్తి టీడీపీలో అధికారికంగా చేరారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు నేటి నుంచి సభలో టీడీపీ సభ్యులుగానే తమ గళం విప్పనున్నారు. అప్పుడు ఇరుకున పడేది వైసీపీ మాత్రమే. ఇదే వ్యూహాన్ని మిగిలిన రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల విషయంలోనూ అనుసరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమి పార్టీల కండువాలు అధికారికంగా కప్పుకోవడంతో మిగిలిన వారు కూడా త్వరలోనే టీడీపీ, జనసేన, బీజేపీలలో అఫిషియల్ గా చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మండలి ఛైర్మన్ రాజీనామాలు ఆమోదించకపోవడంతో చంద్రబాబు వ్యూహం మార్చి ఇలా తన బలం పెంచుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# పాపం..మాజీ డీఎస్పీ నళిని



హైదరాబాద్ సెప్టెంబర్ 22, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)రాసింది .ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయ వేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థ్రటీస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు(= ఃశ్రీనీనీట ఇఙీనిఇవతీ+ ఃనీనివ అఙీనిఇవతీ) రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను.2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినపుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన ఫీం ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.నా గతమంతా వ్యధ భరితం.

తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వివైపిఎస్ ( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.ఇలాంటి తరుణంలో నేటి అఓ అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు.మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి . బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు. ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే ,నాకు సరైన , ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే . ..ఇంకా 3,4 పుస్తకాలు రచించాలని ,100 వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ? ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం వివైపిఎస్ కు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను అని పేర్కొంది.

# భూగర్భ సంపులతో .... సత్ఫలితం

## ఖైరతాబాద్ కేసిపీ జంక్షన్ లో భారీ వర్షం
## జీహెచ్ఎంసీ నిర్మించిన భూ గర్భ సంపులతో నిమిషాల్లోనే వర్షపు నీటి కట్టడి.
## వేగంగా ట్రాఫిక్ క్లియర్

హైదరాబాద్, సెప్టెంబర్ 22, 2025:నగరంలో ఓ మోస్తారు వర్షం పడిందంటే చాలు జంక్షన్ లో, లోతట్టు ప్రదేశాల గుండా వెళ్ళే మార్గాలలో వరద నీరు భారీగా నిలిచి ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యకృతం అయ్యేవి.

గంటలకు కొద్దిగా ట్రాఫిక్ నిలిచిపోయేది

నగరంలో ఇటీవల నిర్మించిన వాటర్ హొల్డింగ్ స్ట్రక్చర్స్ (భూ గర్భ సంపులు)తో ఈ బాధల నుంచి విముక్తి లభిస్తుంది.

భారీ వర్షం... నిమిషాల్లోనే వరద కట్టడి....

ఖైరతాబాద్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఒక్క సారిగా 7.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి కేసిపీ జంక్షన్ కూడలిలో పెద్ద మొత్తంలో నీరు నిలిచింది. ట్రాఫిక్ జామ్ అయ్యింది.

సాధారణంగా ఇక్కడ ఈ స్థాయి వర్షం పడితే నీరు నిలిచి 3 గంటల పైగా ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు ఇబ్బంది పడేవారు.

కేసిపీ జంక్షన్ వద్ద 3 లక్షల సామర్థ్యంగల , ఖైరతాబాద్ %=ూా% కార్యక్రమం వద్ద 7 లక్షల సామర్థ్యం, మొత్తం ఈ రెండు ప్రదేశాల్లో 10 లక్షల సామర్థ్యంగల రెండు

హొల్డింగ్ స్ట్రక్చర్స్ (భూ గర్భ సంపులు) నిర్మాణం జీహెచ్ఎంసీ చేపట్టడంతో 20 నిమిషాల్లోనే లాగింగ్ అయిన వాటర్ క్లియర్ అయ్యింది.

ట్రాఫిక్ సాధారణ స్థితికి వచ్చింది.

లికేసిపీ జంక్షన్ కూడలినీ సందర్శించిన మేయర్

కేసిపీ జంక్షన్ కూడలిలో వర్ష వల్ల భారీగా వరద నీరు నిలిచింది అన్న సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

కేసిపీ జంక్షన్ కూడలినీ సందర్శించారు.

జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ పోలీసులతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.

దగ్గరుండి వరదనీటినీ వేగంగా క్లియర్ అయ్యేలా చూసారు.

బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి:మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.

బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలనీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ ,హైడ్రా అధికారులకు సూచించారు. బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులతో కలిసి ఏర్పాట్లను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.

ఏర్పాట్ల పై అధికారులకు మేయర్ దిశా నిర్దేశం చేశారు.

# 4 పట్టు చీరల కోసం కుస్తీలు

కాకినాడ, సెప్టెంబర్ 22, పట్టు చీరలంటే మహిళలకు విపరీతమైన పిచ్చి.. అలాంటి పట్టు చీరలు ఉచితంగా ఇస్తానంటే ఎవరు వద్దంటారు. అసలే వచ్చేది దసరా.. అమ్మవారి ఆలయానికి పట్టుచీరలో వెళ్లాలని ప్రతి మహిళ అనుకుంటుంది. అలాంటి పట్టు చీరల ఫ్రీగా వస్తున్నాయని తెలియడంతో భారీగాతరలి వచ్చారు అక్కడి మహిళలు. దీంతో అనుకున్నవాటి కంటే ఎక్కువ చీరలు తెప్పించి పంపిణీ చేశారు దాతలుతూర్పుగోదావరి జిల్లా, గోకవరంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దసరా కానుకగా మహిళలకు పట్టు చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలిసిన స్థానికంగా ఉన్న మహిళలు చీరల కోసం భారీగా తరలి వచ్చారు. అయితే ఇక్కడ 2వేల పట్టు చీరలు పంపిణీ చేయాలనుకున్న ఆయన మహిళలు భారీగా రావడంతో వాటి సంఖ్యను.. మరిన్ని చీరలు తెప్పించి ఐదువేల చీరల వరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో అమ్మవారి హంసగా ప్రతి ఒక్క మహిళ కూడా పట్టుచీరలు ధరించి భక్తి శ్రద్ధలతో హిందూ ధార్మికతను మరింత పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముందడుగు వేశానంటూ కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు.గత మూడు రోజుల కిందట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా 8,000 మందికి పైగా పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం చేశామని, ఇందులో భాగంగానే దసరా ఉత్సవాలకు కూడా మరో రెండు వేల మంది మహిళలకు చీరల పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. బంగారు వరలక్ష్మి కానుక ద్వారా 600 మందికి బంగారు రూపంలో పంపిణీ చేసిన.. రెండు నెలలు గడవక ముందే మళ్లీ కంబాల కానుక.. వనితల వేడుక అనే కార్యక్రమం ద్వారా పట్టుచీరల పంపిణీ చేశామని తెలిపారు.

# రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్ల నిధులు మంజూరు చేయించిన జగ్గారెడ్డి, నిర్మల





**కన్సల్టెన్సీ, డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్ ప్రతినిధులతో కలిసి రాజీవ్ పార్క్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల**

**పదేళ్ల పాటు సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉన్న రాజీవ్ పార్క్**

**నెల రోజుల్లో అన్ని సౌకర్యాలతో సంగారెడ్డి ప్రజలకు అందుబాటులో కి రాజీవ్ పార్క్**

**వచ్చే నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మళ్లీ రాజీవ్ పార్క్ ప్రారంభోత్సవం**

**సంగా రెడ్డి సెప్టెంబర్ 22 ప్రజాబలం ప్రతినిధి:** అండ్ ఆర్కి టెక్ట్ , కన్సల్టేషన్ ప్రతినిధుల తో రాజీవ్ పార్క్ ను విజిట్ చేసిన జగ్గారెడ్డి , నిర్మల... ఈ అందర్భంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్లు మంజూరు అయ్యాయి....2004 ఎమ్మెల్యే అయిన తర్వాత 2005 లో బొబ్బిలి కుంట కు ఆనుకుని ఉన్న స్థలం లో రాజీవ్ పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని,ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి , రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ల హయాం లో పనులు జరిగి పూర్తయ్యాయిన్నారు. సమైక్య రాష్ట్రం లో పదేళ్ల పాటు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ పార్క్ లో మ్యూజికల్ ఫౌంటేన్, చిల్డ్రన్ పార్క్, ప్లే ఏరియా ఏర్పాటు చేశాను.2014 నుండి 2018 వరకు పార్క్ కుంటుబడి పోయింది... చాలా మంది ఈ విషయం లో కాంప్లైంట్ చేసినప్పటికీ, ప్రభుత్వం మనది కాదు, ఎమ్మెల్యే గా లేను కాబట్టి ఏమి చేయలేకపోయాను.... నేను మొన్న ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి నిధులు తీసుకువస్తున్నన్నరు నియోజకవర్గం లో పనులు జరగడం కోసం ప్రోటోకాల్ ఉండాలి అందుకే నిర్మల కు కార్పొరేషన్ పదవి ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈమధ్య కాలంలో మున్సిపల్ అడ్మనిస్టేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవి నీ కలిశాను.... ఆమెకు రాజీవ్ పార్క్ కోసం 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.... ఆమె అత్యవసర పనులు కోసం 3 కోట్లు ఇస్తా అనడం తో అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్దం చేయడం జరిగింది...3 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి... 3 కోట్ల తో ఏ ఏ పనులు చేయాలో కన్సల్టెంట్, అర్చిటెక్ట్ ప్రతినిధులకు సూచించిన జగ్గారెడ్డి.... పార్క్ లో పెరిగిన గడ్డి నీ తొలగించి లాండ్ స్కేప్ చేయండి.... ఉన్న చెట్ల ను తొలగించకుండా పనులు జరగాలన ఆదేశించారు.. కొత్త గ్రాస్, చిల్డ్రన్ పార్క్, లేటెస్ట్ గా ఏమి చేయి చ్చో చూడండి.... కింద టైల్స్ కాకుండా , మందం ఉన్న తాండూర్ బండలు వేయండి. షో కోసం కాకుండా మన్నిక ఉండాలనీ , లైటింగ్ కూడా షో కోసం కాకుండా మన్నికైన వాం లైటింగ్ ఏర్పాటు చేయండి... పార్క్ లో ఎక్కువ వెలుతురు ఉండేలా హై మాస్ట్ లైట్స్, దగ్గర దగ్గర గా లైటింగ్ ఏర్పాటు చేయాలి.... ఓల్టేజ్ ఎక్కువ గా ఉన్న లైట్స్ వాడండి.... వర్షం నీరు పార్క్ లో నిలవకుండా ఉండాలి, వెంట వెంటనే బయటకు వెళ్ళాలి.... చిల్డ్రన్ పార్క్ లో ఒక ఫీట్ మేర ఫైన్ సాండ్ ఏర్పాటు చేయాలి.... ఎంట్రెన్స్ లో రౌండ్ ఫౌంటేన్ ఉండాలి, అవి కూడా మన్నిక అయినవి , మంచి లేటెస్ట్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలి.... మ్యూజికల్ ఫౌంటెన్ సైతం ఇప్పుడున్న లేటెస్ట్ డిజైన్ తో ఏర్పాటు చేయండి..... జెంట్స్, లేడీస్ కు సెపరేట్ గా 6 వాష్ రూం లు ఏర్పాటు చేయండి.... రాజీవ్ పార్క్ చుట్టూ పది ఫీట్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి..... పార్క్ కు కొత్త ఆర్చ్ ఏర్పాటు చేయండి.... కొత్త జిమ్ పరికరాలు ఏర్పాటు చేయండి, జిమ్ ఏర్పాటు చేసే దగ్గ ర పర్మినెంట్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలి.... వాచ్మెన్ రూం ఏర్పాటు చేయండి... పార్క్ లో సేద తీరేందుకు లేటెస్ట్ స్టోన్ బెంచ్ ఏర్పాటు చేయండని చుచించారు.కొత్త గా 160 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాల నీ ఎలక్ట్రిసిటీ అధికారులకు సూచన... అక్టోబర్ నెలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వుంటుంది. ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తాం, అక్టోబర్ 25 లో గా పనులు పూర్తి కావాలి.... యుద్ద ప్రాతిపదికన పొద్దున, రాత్రి రెండు పూటలా పనులు జరగాలి.... ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దామోదర్, ఇంచార్జ్ మంత్రి వివేక్ లు హాజరవుతారు.... సంగారెడ్డి ప్రజలకు రాజీవ్ పార్క్ అందుబాటు లో లేక, సరైన సౌకర్యాలు లేక పది సంవత్సరాలు దాటి పోయింది..... ప్రజలకు అన్ని సౌకర్యాలతో రాజీవ్ పార్క్ అందు బాటులో కి రావాలిపిల్లలు ఎంజాయ్ చేసేలా ఫౌంటేన్ ఉండాలి, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఫౌంటేన్ లు వర్క్ మోడ్ లో ఉండాలి.... పాత మ్యూజికల్ ఫౌంటెన్ స్థానం లో మొత్తం కొత్త గా ఏర్పాటు చేయండిపిల్లల కోసం కొత్త గా మ్యాజిక్ పౌంటెన్ ఏర్పాటు చేయాలని కన్సల్టెంట్ ప్రతినిధుల కు సూచనఈనెల 30 న అర్చిటెక్ట్స్ డిజైన్ ఫైనల్ చేసేందుకు హైదరాబాద్ లో కన్సల్టెంట్ ఆఫీస్ లో సమావేశం కావాలని నిర్ణయించారు.

## భూసేకరణ,నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22** : జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ,నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,అటవీ శాఖ అధికారులు,అదనపు కలెక్టర్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్ - విజయవాడ 6 వరుసల జాతీయ రహదారి-65 రోడ్డు పనులు,హైదరాబాద్ నుండి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - శ్రీశైలం 4 వరుసల జాతీయ రహదారి 765 రోడ్డు పనులు,జాతీయ రహదారి 163 మన్నెగూడ సెక్షన్ 4 వరుసల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారులు,గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ,నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ భూసేకరణ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని, రహదారి పరిధిలో ఉన్న జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.భూసేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణాలలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు, కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి సంబంధిత యజమానులకు నష్టపరిహారం అందించాలని తెలిపారు.జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రహదారులు రవాణా- జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రపతి పేరిట ముటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అటవీ శాఖలోని వన్యప్రాణి సంరక్షణ పరిధిలోని రాని భూములకు సంబంధించి అనుమతులను త్వరగా మంజూరు చేసేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని,ఇట్టి భూములకు బదులుగా అటవీ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... జాతీయ రహదారి 163జి పరిధిలో 3వ విడత ఆర్బిట్రేషన్ కొరకు దాఖలు చేసిన 114 కేసులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 63 కు సంబంధించి జిల్లాకు చెందిన 17 గ్రామాలలో కోర్టు స్టే కలిగిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాలలో అవార్డు జారీ చేయడం జరిగిందని,అక్టోబర్ 30వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలా పొంగి దేవరకొండ బస్తీలోనీ ఇండ్లలోకి నీళ్లు, బస్తీలో మేయర్ కాలినడకన క్షేత్ర పర్యటన

**బాధితులతో మాట్లాడి ప్రభుత్వం వెన్నంటే ఉంటుందంటూ భరోసా.**

**భవిష్యత్తులో దేవరకొండ బస్తీలో ముంపు బాధలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన.**

**నాలా పూడికతీత చేపట్టాలని జిహెచ్ఎంసి, హైడ్రాకు మేయర్ ఆదేశం**




హైదరాబాద్, సెప్టెంబర్ 22, 2025:సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షాల వల్ల నాలా పొంగి వేంకటేశ్వర కాలనీ డివిజన్ లోని దేవరకొండ బస్తీ నీటి మునిగింది. బస్తీ వాసుల ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి.

సమాచారం అందుకున్న వెంటనే బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7 నుంచి దేవరకొండ బస్తి వరకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హైడ్రా బృందంతో కాలినడకన ముంపు ప్రాంతాలను పరిశీలించింది. బాధితులతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాలా పూడికతీత పనులను చేపట్టాలని జిహెచ్ఎంసి హైడ్రాధికారులకు మేయర్ సూచించారు.

ఆ తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ తో కేబీఆర్ పార్క్ వద్ద గల మేజర్ లాగింగ్ పాయింట్ లను పరిశీలించారు. శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మేయర్ సూచించారు.







**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజకవర్గం లోని హనుమాన్ టేక్రీ హోటల్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అబిడ్స్ జీహెచ్ఎంసీ 14 డిఎంసీ డాక్టర్ ఉమా ప్రకాష్ మరియు సిబ్బంది మయూర్,నర్సింగ్ ఫుడ్ కోర్ట్ ,నైనాత్రా రెస్టారెంట్ ,రాయల్ టిఫిన్ సెంటర్ ,థికిషాకేజి ,ఖోలన్స్ రెస్టారెంట్,డెకోర్జ్ జెడ్ లో ఫుట్‌పాత్‌లపైతిను బండారులను వండటం పార్కింగ్ కొరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం జీహెచ్ఎంసీకి టెక్స్ బకాయి ఉండటం దృష్టికి రావడంతో తిను బండారల సాంపిల్స్ సేకరించి టెస్ట్‌కు పంపించడం జరిగినది.సంబంధిత హోటల్లకునోటీసులు జారీ చేసిన అబిడ్స్ జీహెచ్ఎంసీ 14 డిఎంసీ డాక్టర్ ఉమా ప్రకాష్

## మహబూబాబాద్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పై దాడి అమానుషం

## తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** మహబూబాబాద్ సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ పై జరిగిన సామూహిక దాడిని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, అధికారి డాక్టర్ఎం కే రవూఫ్ లు ఒక సంయుక్త ప్రకటనలో మహబూబాబాద్ సూపరింటెండెంట్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, వైద్యులపై దాడులు అమానుషమని పేర్కొన్నారు. ఈ దారుణ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యులేమీ దేవుళ్లు కాదని, ప్రతి రోగి ప్రాణాన్ని కాపాడేందుకు వైద్యులు ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తారని పేర్కొన్నారు.

ఎలాంటి వైద్యుడు కూడా ఉద్దేశ పూర్వకంగా హాని చేయరని అన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజా నికి హానికరమని, వైద్య సేవల కు అంకిత భావంతో పని చేసే డాక్టర్లను తీవ్రంగా నిరుత్సాహపరుస్తాయన్నారు.

ఈ ఘటనపై పోలీస్ శాఖ నిష్పాక్షికంగా, పార దర్శకంగా దర్యాప్తు చేసి, దోషులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## యువకుడిని కాపాడిన అధికారులు

విశాఖపట్నం ఆర్కే బీచ్ లో సము ద్రపు అలల తాకిడికి కొట్టుకుపోయి న రాజస్థాన్ కు చెందిన భవాని సింగ్ అనే యువకుడిని పోర్ట్ మెరై న్ పోలీసులు, జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ సకాలంలో స్పందించి రక్షించారు. ఈత కోసం సముద్రంలోకి వెళ్లిన యువకుడు అలల ఉధృతికి కొట్టు కుపోవడంతో, అప్రమత్తమైన అధికారులు అతన్ని ఒడ్డుకు చేర్చి, వైద్య సహాయం, కౌన్సిలింగ్ అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ సెప్టెంబర్ 22 : జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో బయో వ్యర్థాల నిర్వహణపై మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు,డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, వెంకటరమణ ఇన్సినరేటర్స్ ప్రతినిధులు,జిల్లా ఆసుపత్రి అధికారులు, తానా,తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులతో జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బయో వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు,డెంటల్ క్లినిక్ లు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు నమోదు చేసుకొని ఉండాలని,నమోదు చేసుకోని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుటకు 3 రంగులతో బకెట్లను ఏర్పాటు చేయాలని, పసుపు రంగు బకెట్ లో మానవ అవశేష వ్యర్థాలు,ఆపరేషన్ జరిగినప్పుడు తీసివేసిన భాగాలు, చీము,గడ్డలు, అంటువ్యాధులకు కారణమయ్యే వ్యర్థాలు,కాలం చెల్లిన మందులు,బ్లడ్ బ్యాగ్లు, ల్యాబ్ కల్చర్, స్పెసిఫిన్స్ వేయాలని, ఎరుపు రంగు బకెట్ లో ఐ.వి.సెర్ఫ్, బాటిళ్ళు,సిరంజ్లు,చేతి తొడుగులు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయాలని,నీలం రంగు బకెట్ లో వాడిన మెడిసిన్ వాయిల్స్, సూదులు,బ్లేడ్లు, లాన్సెట్స్ వేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సామాజిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో బయో మెడికల్ వ్యర్థాల నియమాలను పాటించాలని,బయో మెడికల్ వ్యవస్థను వెంకటరమణ ఇన్సినరేటర్స్ కు అప్పగించాలని,అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేయుట కొరకు వెంకటరమణ ఇన్సినరేటర్స్, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలితో సమన్వయం చేసుకోవాలని,లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా ఎలాంటి వ్యర్థాలను బయట పడవేయకుండా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు నివేదించాలని తెలిపారు. హఅనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృపాబాయి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ సమన్వయకర్త రంజిత్ కుమార్,వెంకటరమణ ఇన్సినరేటర్స్ -కరీంనగర్ సమన్వయకర్త తిరుపతి,ఐ.ఎం.ఎ. వైద్యులు డాక్టర్ సాల్మన్ రాజు,డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ శ్రీధర్, మున్సిపల్ కమీషనర్లు,ఎస్.ఓ. కాంతారావు,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం మున్సిపాలిటీ పరిధిలోస్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ పాలిటెక్నిక్ ఎంబీఏ ఎంటెక్) నందు కళాశాల ఆవరణలో ప్రారంభమైన ఫ్రెషర్స్ డే వేడుకలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది సీనియర్ విద్యార్థులు కళాశాల లో నూతనంగా జాయిన్ ఐన జూనియర్ విద్యార్థులకి ఇచ్చే స్వాగత కార్యక్రమ మని ప్రతి ఒక్కరూ మంచిని అలవర్చుకొని దరిపల్లి క్యాంపస్ నందు రిసోర్సెస్ అనగా ఫాకల్టీ లైబ్రరీ గేమ్స్ స్పోర్ట్స్ ఎన్ సీ సీ మరియు స్టార్ట్ ఆఫ్ ది ఫెసిలిటీస్ నీ అందిపుచ్చుకోవాలని తద్వారా ఉన్నత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారుప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా





జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయ గలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు

ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్స్ ఇచ్చే స్వాగతసత్కరలికి జూనియర్ విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటూనే వారి నుంచి మంచిని నేర్చుకొని తద్వారా మంచి అవకాశాలు అంది పుచ్చుకునేందుకు కళాశాల పూర్వ విద్యార్థుల అలుమ్ని కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా టాప్ ఏం ఎన్ సీ కంపెనీ లలో ఉద్యోగాలుసాధించవచ్చు అన్నారు ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ ఫ్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరిని పలకరించటం వలన మీ క్యారెక్టర్ మెరుగు పరచుకోవచ్చని అందరికీ తెలిపారుఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన దిశ టీం చైర్మన్ రేవతి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారితో మంచిగా మెలగాలని తల్లిదండ్రులను తోటి విద్యార్థిని విద్యార్థులను, గురువులను పెద్ద వారిని అందరూ గౌరవించాలని కోరారు ఈ సందర్భంగా డి డి యూ జే కె వై ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపస్ నందు చదువుతో పాటు ఆట పాట ల లో కూడా రాణించాలని కోరారు

ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఫ్రెషర్ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోదం, స్కిట్, సోలో గ్రూప్ డాన్స్ మరియు ఆటలు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు చేసి జూనియర్ విద్యార్థులకు మార్గ నిర్దేశకులు అయ్యారు ఈ కల్చరల్ కార్యక్రమంలో దసరా సందర్భంగా నృత్యం పౌర్ణమి సోలో మరియు అమ్మవారి గ్రూప్ డాన్స్ ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి ప్రియాంక మానసరాజ్ నవీన్ శ్రీనివాస్ రవి కుమార్ వెంకట్రావు లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటాలి: మెతుకు ఆనంద్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లావికారాబాద్లి పట్టణంలోని తన నివాసంలో కోట్ పల్లి మండల ముఖ్య నాయకులతో సమావేశమైన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ . ఈ సమావేశంలో భాగంగా ప్రతి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం ఒక సైనికుడిలా పని చెయ్యాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, వైస్ ఎంపీపీ ఉమాదేవి నర్సింలు, నాయకులు నర్సింలు, మండల యువజన విభాగం అధ్యక్షులు కొండల్ రెడ్డి, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు హాజీ మస్తాన్, ఎస్సీ విభాగం అధ్యక్షులు లక్ష్మణ్, బిసి విభాగం అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య, మండల జనరల్ సెక్రెటరీ హుస్సేన్, సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి మరియు నాయకులు అరుణ్ లతో సమావేశం ముగించుకొని మోమిన్ పేట్ నూతన వస్త్రాలంకరణ కార్యంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి తదుపరిగా మర్పల్లి ఎంసీఏ%శీ% ఫంక్షన్ హాల్ లో ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించినట్లు తెలిపారు కార్యక్రమంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండల్ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ బట్టు లలిత రమేష్ మోమిన్పేట్ సీనియర్ నాయకులు వెంకటేశం మర్పల్లి వైస్ ప్రెసిడెంట్ డీ అశోక్ జి అశోక్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వికసిత్ భారత్ - మై భారత్ ఏ 2047 అంశంపై చిత్రకళా పోటీలు...

## ఉత్సాహంగా పాల్గొన్న చిత్రకారులు



సేవా పర్వ్ 2025లో భాగంగా సాలార్ జంగ్ మ్యూజియం, సాంస్కృతిక వనరులు-శిక్షణ కేంద్రం (సీసీఆర్టీ) సంయుక్తంగా "వికసిత్ భారత్ %-% మై భారత్ ఏ 2047" అనే అంశంపై సోమవారం చిత్రలేఖన శిబిరాన్ని నిర్వహించింది. చిత్రలేఖనం శిబిరంలో 500 మందికి పైగా యువ కళాకారులు పాల్గొన్నారు. భారతదేశ భవిష్యత్తు దృష్టికోణాన్ని యువ కళాకారుల కళాత్మక భావనల ద్వారా వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సేవా పర్వ్ 2025: వీక్షిత్ భారత్ కే రంగ్, కాలా కే సంగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం.. 2047 నాటికి దేశం ఎలా ఉండాలనే దానిపై యువ కళాకారులు చిత్రలేఖన రూపంలో వ్యక్తపరచేందుకు ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్కు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 500 మందికి పైగా కళాకారులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాలార్ జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ఫ్రాన్సిస్, ఐఏఎస్, సీసీఆర్టీ అధికారులు, ప్రాంతీయ అధికారి శ్రీమతి సౌందర్య కౌశిక్, సాలార్ జంగ్ మ్యూజియం ప్రదర్శన నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు. బహుమతులు, విజేతల జాబితాను, నగదు బహుమతులనూ త్వరలో ప్రకటించనున్నారు.



# నళిని కి మద్దతుగా నిలిచిన బిజెపి బృందం

**ఇప్పటికైనా ఆమె రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలి**

**ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలని డిమాండ్**

**భువనగిరి నళిని స్వగృహానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బృందం**



ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్ సెప్టెంబర్ 22:బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాజీ డీఎస్పీ నళినిని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నళిని ఆరోగ్య పరిస్థితి, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి , మాజీ ఎంపీ, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ , సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూనళిని తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ ఫోర్స్లో ఉన్నప్పటికీ జై తెలంగాణ నినాదంతో ఉద్యమానికి మద్దతు ఇచ్చి రాజీనామా చేశారన్నరు.నళిని రాజీనామా తర్వాత డిపార్ట్మెంట్ సస్పెండ్ చేసింది, కానీ ఇప్పటివరకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయలేదు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నళిని గారిని ఇబ్బందులకు గురిచేసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ, బెనిఫిట్స్ ఇంకా రిలీజ్ చేయలేదు.నళిని గారు 16 పేజీలలో రిపోర్ట్ సబ్మిట్ చేసి పరిస్థితులను వివరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇతర కారణాలు చెబుతూ బెనిఫిట్స్ విడుదల చేయడం లేదు. ఫలితంగా నళిని గారు మానసిక వేదనకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించింది.ఇటువంటి పరిస్థితుల్లో నళిని కి మద్దతుగా నిలుస్తూ... బిజెపి బృందం ఆమెను పరామర్శించడం జరిగింది. నళిని గారు రిటైర్మెంట్ వేతనం, ఇతర అధికారిక ప్రయోజనాలను సమాజ సేవ కోసం వినియోగిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేసి, ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలి.ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ కోరితే, ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కలిసేలా ప్రయత్నిస్తా నన్నారు

# ప్రజావాణి లో 82 దరఖాస్తులు



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జిదారులు వారి సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి కి అర్జీలను సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయా వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లాలో రేపు 23 సెప్టెంబర్ 2025 నాడు SNSPA కార్యక్రమంలిలో భాగంగా ప్రజల కోసం లిప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. నిపుణుల సేవలు అందుబాటులో ఉన్న కేంద్రాలు:

1. UPHC శాంతినగర్ – కంటి నిపుణులు
2. PHC గుడిహత్నూర్ – చెవి, ముక్కు, గొంతు (ENT) నిపుణులు
3. PHC ఇచోడా స్త్రీ రోగ నిపుణులు, జనరల్ ఫిజీషియన్, ENT
4. PHC సోనాలా దంత వైద్య నిపుణులు
5. PHC నేరడిగొండ – చర్మ వ్యాధి నిపుణులు , చిన్నపిల్లల వైద్య నిపుణులు
6. PHC ఝరీ – జనరల్ ఫిజీషియన్
7. PHC సయ్యద్‌పూర్ – స్త్రీ వైద్య నిపుణురాలు
8. గడిగూడ – జనరల్ సర్జన్, కంటి నిపుణులు
9. PHC అంకోలి – జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, చర్మ వ్యాధులు, %జుచీ

ప్రత్యేక విజ్ఞప్తి: స్త్రీల ఆరోగ్య సమస్యలు, చిన్నపిల్లల సమస్యలు, కంటి, చర్మ, పళ్ల సమస్యలు, చెవి–ముక్కు–గొంతు వ్యాధులు, నడుము, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాలను తప్పక ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు .

# బతుకమ్మ సంబరాలు



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గునుగా తంగేడు తీరు రుద్రాక్షాలు బంతి చామంతి తీరొక్క పూలతో తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ ఇది పర్యావరణ పర్యావరణాన్ని గౌరవించే పండుగ ఈ బతుకమ్మను గౌరమ్మ అని కూడా అంటారు ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉంటుంది

ఈ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య నుండి అశ్వయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకుంటారు

ఈ బతుకమ్మ పండుగను కథలు కథలుగా చెప్పుకుంటారు పూర్వము చోళ రాజు ధర్మాంగుడు అనేవారు ఉండేవారు అతనికి చాలా సంవత్సరాలు సంతానం లేదు ఎన్నో తపస్సులు ప్రార్థనల తర్వాత ఒక ఆడబిడ్డ జన్మించింది ఆ బిడ్డ పేరు బతుకమ్మ అని పెట్టారు బతుకు అంటే జీవితం అమ్మ అంటే స్త్రీ అని అర్థం

అలాగే ఇంకో కథ శివుడితో లేని పార్వతిని గౌరమ్మ బతుకమ్మగా కొలుస్తారు

ఈ పండుగను 9 రోజులు ఘనంగా జరుపుకుంటారు చెరువు కుంటలు నిండి ఆలుగు పరంగా పాడిపంటల తోటి పల్లెలు మురువంగా పల్లె పాటలు పాడి పదుచులు ఆడంగా అంటూ పండు వెన్నెల్లో మహిళలంతా కోలాటమాడుతూ సరదాగా జరుపుకునే పండుగ

మొదటిరోజు. ఎంగిలిపూల బతుకమ్మ

రెండవ రోజు. అటుకుల బతుకమ్మ

మూడవరోజు. ముద్దపప్పు బతకమ్మ

నాలుగవ రోజు. నాన బియ్యం బతుకమ్మ

ఐదవ రోజు. అట్ల బతుకమ్మ

ఆరవ రోజు. అలిగిన బతుకమ్మ

ఏడవ రోజు. వేపకాయ బతుకమ్మ

ఎనిమిదవ రోజు. వెన్న ముద్ద బతుకమ్మ

తొమ్మిదవ రోజు. సద్దుల బతుకమ్మ ప్రతిరోజు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి తీరు తీరు నైవేద్యములు రోజుకు ఒక తీరు సమర్పిస్తారు ఈ బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకునే పండుగ స్త్రీ శక్తిని చాటే పండుగ

సద్దుల బతుకమ్మ రోజు అమ్మలక్కలంతా పట్టుచీరలు కట్టుకొని ఆడబిడ్డలు పుట్టింటి బిడ్డలంతా పిండి వంటలు చేసి పాటలు పాడుకుంటూ కోలాటమాడుకుంటూ ఊరి చివరి చెరువు కట్ట వరకు వెళ్లి అక్కడ బతుకమ్మను నిమజ్జనం చేస్తారు మా పిల్ల పాపలు పాడిపంటలు సల్లంగా ఉండాలని మల్లోచ్చే ఏటికి మరల రావాలని మహిళామణులంతా మొక్కులు మొక్కి బతుకమ్మను సాగనంపుతారు

ఈ బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తుంది.

ఈ సందర్భంగా జిల్లాలో ఆయా సంబంధిత శాఖలలో బతుకమ్మ సంబరాలు రేపటి నుండి ప్రారంభించనున్నారు

మొదటగా %ూజ దీజ ూ%, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబందించి %ూజ% డెవలప్మెంట్ కార్పొరేషన్ శాఖ లో రేపు సాయంత్రం 4 00 గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీలు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైక్ ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.

ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలకు కమిటి ని ఏర్పాటు చేయడం జరిగింది అందులో అదనపు కలెక్టర్ ఛైర్మెన్, %ణెూ, ూజ% డెవలప్మెంట్, ప్రజా సంబంధాల శాఖ, రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్, యూత్ శాఖల అధికారులను సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు

### ప్రధానమంత్రి మోడీ గారు కేంద్ర ప్రభుత్వం చేసిన మరో మోసం

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరరావు



**హైదరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజాబలం ప్రతినిధి:** జీఎస్టీ వల్ల దేశానికి ఏదో ఒరగబెట్టినాము, పేద ప్రజలకు న్యాయం చేసినామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరరావు పేర్కొన్నారు. 2017 లో వన్ నేషన్ వన్ టాక్స్ అని నినాదంతో వచ్చి, ఐదు స్లాబుల ద్వారా బ్రిటిష్ వారు ఏ విధంగానైతే ఉప్పుపై టాక్స్ వేసి ప్రజల నడ్డి విరిచినారు. అదేవిధంగా మోడీ గారు కూడా పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల పైన, ఉప్పు పైన కూడా జివిస్టి టాక్స్ వేసి బ్రిటిష్ వారిని తలదన్నే విధంగా పేద ప్రజలను దగా చేసాడని ఇమర్శించారు. ఈరోజు వస్తువుల పైన ఏడు నుండి 16% వరకు టాక్స్ తగ్గించినారంటే 2017 నుండి 2025 వరకు 8 సంవత్సరాలు పాటు ప్రజలపై భారం మోసి దోపిడీ చేసిందని ఎవరని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి నిదర్శన మన్నారు. 2017 లో 90 వేల కోట్ల టాక్స్ వసూలు ఉన్న జీఎస్టీ 2025 సంవత్సరం వచ్చేవరకు లక్ష డెబ్బై తొమ్మిది వేల కోట్ల రూపాయలు వసూలు చేసినారంటే ఎంత దోపిడీ జరిగిందో ప్రజల ఆలోచించాలన్నారు. ఉంటే సుమారు పది లక్షల కోట్లు పేద మధ్యతరగతి ప్రజల నుండి జీఎస్టీ రూపంలో వసూలు చేసి ప్రజల వెన్నుపూస విరిసినాడు మోడీ కాని ఈరోజు తగ్గించిన టాక్స్ కూడా పేద ప్రజల పైన పెద్దగా ఉపయోగం ఏమి ఉండదు సంవత్సరానికి 48 000 కోట్ల రూపాయలు టాక్స్ తగ్గినట్టు అంచనాలు ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇది మొత్తం జిహెచ్డీ వసూల్లో సంవత్సరానికి 22 లక్షల కోట్ల రూపాయల లో చాలా చిన్న భాగ మని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్ పై ప్రతి సంవత్సరం రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం వేస్తుంది. ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం పెట్రోల్ పై వేసిన టాక్సు ప్రజల నుండి పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజల నుండి వసూలు 27 లక్షల కోట్ల రూపాయలు. ఇప్పుడు జీఎస్టీ టాక్స్ తగ్గడం వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డది అని చెప్పి జబ్బలు చేరుచుకుంటున్నారు. ఇది ఒకవేళ ప్రజలకు ఉపయోగపడ్డా సంవత్సరానికి 48 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం చెప్పే అంచనా. కానీ మోడీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ఈరోజు రష్యా నుండి తెప్పిస్తున్నారని దాంట్లో 40% డిస్కౌంట్ వస్తున్నది ప్రజలకు డిస్కౌంట్ ఇవ్వకుండా బ్రిటిష్ వారి కంటే దుర్మార్గంగా పేద ప్రజలపై టాక్స్ వసూలు చేస్తున్నారు. పెట్రోల్ పై 27 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిన టాక్స్ పై వచ్చిన డబ్బులు ప్రజలకు ఉపయోగపడ్డాయి అంటే మోడీ గారి దృష్టిలో ప్రజలు అంటే కార్పొరేట్ సెక్టర్లు, పెద్ద ఇండస్ట్రీస్ లు , వాళ్లకు మాత్రం 17 లక్షల కోట్ల రూపాయల లోన్లు మాఫీ చేయడం జరిగింది. మిగతా మధ్యతరగతికి ఎంఎస్ఎంఈ లకు పేద ప్రజలు హౌస్ లోన్స్ పైన, వెహికల్స్ లోన్స్ పైన, మిగతా లోన్ల పైన ఒక్క పైసా కూడా తగ్గించకుండా ఇటు పేద, మధ్యతరగతి, ప్రజలని రైతులని ,విద్యార్థులని, మహిళలను ,అందరిపై భారం మోపుతూ గొప్ప ప్రధానమంత్రి దేశంలో పరిపాలిస్తున్నాడని గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలు చేసింది ఏమీ లేదు. జీఎస్టీ తీసుకురావడం వల్ల దేశంలో ఫెడరల్ వ్యవస్థను కూడా మోడీ ప్రభుత్వం దెబ్బతీసింది. భారతదేశంలో 2017లో అమలు చేసిన వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాల మధ్య ఫెడరల్ వ్యవస్థకు గణనీయమైన ప్రభావం చూపింది. ఇది పన్ను విధానాల్లో కేంద్రీకరణను పెంచి, రాష్ట్రాల ఆర్థిక స్వాయత్తాన్ని తగ్గించింది, ఫలితంగా కేంద్ర–రాష్ట్ర సంబంధాల్లో అసమతుల్యత ఏర్పడింది. జీఎస్టీ ముందు, రాష్ట్రాలు వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (వ్యాట్), ఎక్సైజ్ డ్యూటీలు వంటి పరోక్ష పన్నులపై పూర్తి నియంత్రణ కలిగి ఉండేవి రాజ్యాంగం ఏడవ అనుసూచి లిస్ట్–%××% ప్రకారం. కానీ జీఎస్టీతో ఈ అధికారాలు కేంద్రీకృతమై, రాష్ట్రాలు స్వతంత్రంగా పన్ను రేట్లు, మినహాయింపులు నిర్ణయించలేకపోతున్నాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక విధానాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయడానికి అడ్డంకిగా మారింది. జీఎస్టీ కౌన్సిల్ కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతలో నిర్ణయాలు తీసుకుంటుంది, ఇక్కడ కేంద్రానికి 1/3 ఓటు బలం ఉండగా, రాష్ట్రాలకు 2/3. త్రైస్వర్గిక మెజారిటీ అవసరం కారణంగా కేంద్రం, రాష్ట్రాలను ప్రభావితం చేయగలదు. ఇది సహకార ఫెడరలిజాన్ని బలహీనపరచి, కేంద్ర ఆధిపత్యాన్ని పెంచింది. రాష్ట్రాలకు 14% వార్షిక పెరుగుదల హామీతో 5 సంవత్సరాలు భర్తీకరణ ఇచ్చారు, కానీ 2022 తర్వాత ఇది ముగిసిందన్నారు.. కోవిడ్ సమయంలో భర్తీకరణలో ఆలస్యము సుమారు రూ. 2.35 లక్షల కోట్ల నష్టం రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీశాయి. ఇప్పుడు రాష్ట్రాలు కేంద్ర బదిలీలపై మరింత ఆధారపడటం లేదా పెట్రోల్, డీజిల్ వంటి మినహాయింపులపై ఆధారపడటం పెరిగింది, ఇది ధరల అసమానతలకు దారితీస్తోంది. తెలంగాణకు జీఎస్టీ నష్టాల వల్ల జరిగిన అన్యాయం మరియు వెల్ఫేర్ స్కీమ్‌లపై ప్రభావం పడుతుంది. 2025లో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం భారీ ఆదాయ నష్టానికి గురైంది. కేంద్ర ప్రభుత్వం 5%, 12%, 18%, 28% స్లాబ్‌లను 5% 18% మరియు 40%కి మాత్రమే కుదించడం, నిత్యావసరాలు, ఔషధాలు, ఆటోమొబైల్స్, సిమెంట్ వంటి వస్తువులపై పన్ను తగ్గింపులు ఇవ్వడం వల్ల రాష్ట్ర %+ూ% వసూళ్లలో 15% పతనం అవుతుంది. ఇది రాష్ట్ర ఆర్థికాలను దెబ్బతీసి, వెల్ఫేర్ స్కీమ్‌లు, ఆరోగ్యం, విద్యా, అభివృద్ధి వంటి కీలక రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క %+ూ% కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించారు.

ఆదాయ నష్టాల వివరాలు

2024–25లో మొత్తం నష్టం: ?7,000 కోట్ల వరకు. ఇది రాష్ట్ర %+ూ% ఆదాయంలో 15%కి సమానం. సగటు పన్ను రేటు పతనం: 14.4% నుండి 9.5%కి తగ్గడం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా ?6,000–10,000 కోట్ల నష్టం అంచనా వేసినారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రతిపక్ష రాష్ట్రాలలో ముఖ్యంగా శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న వెల్ఫేర్ స్కీములో ప్రజలకు చేరకుండా ఉండడానికి ఇది కుట్రలో భాగమే. ఒకవేళ నరేంద్ర మోడీ గారికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల పైన ప్రేమ ఉండి భారం పడకుండా ఉండాలంటే, పెట్రోల్ పై వసూలు చేసే టాక్స్ ల నుండి కార్పొరేట్లకు 17 లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా అయితే మాఫీ చేసినాడో పెట్రోల్, డీజిల్ ని జివిస్టి లోకి తీసుకొని రావడము లేదా పెట్రోల్ డీజిల్ పై వచ్చిన టాక్స్ లలో రాష్ట్రాలకు 50 శాతం కేటాయించడం చేస్తే ఆయన దేశభక్తి పైన ప్రజల పైనున్న ప్రేమ తెలియజేస్తుందని విమర్శించారు.

## విద్యార్థుల ర్యాగింగ్ ఒక విద్యార్థి ఆత్మహత్య

మేడ్చల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ లో ర్యాగింగ్ భూతానికి ఇంజనీరింగ్ విద్యార్థి జాదవ్ సాయి తేజ బలి అయ్యాడు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు చెందిన సాయి తేజ పోచారం మున్సిపాలిటీ పరిధి లో ఉన్నా సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ లో మొదటి సంవత్సరం చదువుతున్నడు కాలేజీ లో సీనియర్స్ ఆయన తో గొడవ పడి కొట్టారు. స్థానిక యువకులతో కలిసి మళ్ళీ కొట్టి, మీకు ఫైన్ వేయాలి అంటూ బార్ కు తీసుకొని వెళ్లి 15 వేలు బిల్ చేసి ఇంకా కావాలి అంటూ టార్చర్ పెట్టారు. మేము పేద వాళ్ళం మా దగ్గర డబ్బులు లేవన్న వినకుండా టార్చర్ చేసారని ఆరోపణ. దాంతో సాయి హాస్టల్ కు వచ్చి వాళ్ల నాన్న కు వీడియో పంపి ఊరి వేసుకొని చనిపోయాడు

## కాంట్రాక్ట్ ఉద్యోగికి కరెంట్ షాక్

సంగారెడ్డి అమీన్ పూర్ సబ్ స్టేషన్లో కమ్యూనికేషన్ గ్యాప్ తో కాంట్రాక్ట్ ఉద్యోగి కి కరెంట్ షాక్ తాకింది. పవర్ కట్ కారణంగా లైన్ మెన్ తో ఎల్సీ తీస్కొని కాంట్రాక్ట్ ఉద్యోగి కరెంట్ పోల్ ఎక్కాడు. ఎల్సీ తీసుకున్న సమయంలో సడెన్ గా పవర్ ఆన్ కావడం తో ప్రకాష్ అనే వ్యక్తికి కరెంట్ షాక్ తాకింది. బాధితులు మదీనాగుడా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత 5 ఏండ్లుగా అమీన్ పూర్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రకాష్ పని చేస్తున్నాడు. శ్రీ వాణీ నగర్ వేదిరి టౌన్ షిప్ లో ఘటన జరిగింది. తమకు సంబంధం లేకుండానే కరెంట్ పోల్ ఎక్కాడని సబ్ స్టేషన్ సిబ్బంది తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకాష్ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## పెద్ద చెరువులో వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోనీ పెద్ద చెరువులో నిన్న గల్లంతైన వ్యక్తి మృతి దేహం లభ్యం అయింది. చెప్పులు, మొబైల్ ఫోన్, తన ఆత్మహత్యకు కారణాలు లెటర్ వ్రాసి చెరువు మెట్ల పై వదిలిన వ్యక్తిఆత్మహత్య చేసుకున్నాడు. చెరువులో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి హఫీజ్ పేట్ - ఆదిత్యనగర్ కాలనీ కి చెందిన భశరతుల్లా ఖాన్ ( 28) గా పోలీసులు గుర్తించారు. తన భార్య (కలకత్తా కు చెందిన మహిళా) పై అనుమానం తో పలు సార్లు గొడవ పడినట్లు మాధాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యాయి. భార్య, భర్తల మధ్య కొన్ని రోజులుగా గొడవలతో భార్యను చితక బాదిన కేసు లో జైలు శిక్ష అనుభవించి భశరతుల్లా ఖాన్ విడుదల అయ్యాడు. మృతదేహం కోసం చెరువులో గాలిస్తుండగా ఈరోజు ఉదయం 9 గంటలకు మృతదేహం లభ్యమైనది. మృతి దేహాన్ని ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు వెలికి తీశారు. అమీన్ పూర్ ఎస్ఐ దుర్గయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంగారెడ్డి జిల్లా పోలీసులకు ప్రత్యేక గ్యాస్ పంపిణీ సౌకర్యం..
## గ్యాస్ పంపిణీ ఆటోను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/పోలీసు సిబ్బంది సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌ను ఆటో ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎస్పీ అన్నారు,సిలిండర్ అవసరమున్న సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, బుకింగ్ చేసిన తర్వాత, రెండు రోజుల కాల వ్యవదిలో పోలీసు విభాగంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటో ద్వారా గ్యాస్ సిలిండర్‌ను గృహద్వారం వద్దకు తీసుకురావడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా సిబ్బందికి సులభమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, హోమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొండాపూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పి
## సర్కిల్ కార్యాలయాన్ని ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, పరిశీలన.
## రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు భేష్.
## జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**కొండాపూర్/వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు కొండాపూర్ వలయాధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి,డిఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు,అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ,ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని,నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు,గ్రేవ్ కేసులో



నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికాల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు,సర్కిల్ పరిదిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు,ముఖ్యంగా ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని సూచించడం జరిగింది,సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు,ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్,మునిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ నాయక్ లు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలి
## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు వినతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం హాస్పిటల్ డివలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపండెంట్ డా. విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ కలసి వినతి పత్రం సమర్పించారు,ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,తక్షమే సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే కు ఆసుపర్డెంట్ ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## వెడ్డింగ్ అంబాసిడర్ గా
## తమన్నా రూజ్..

ప్రముఖ దుస్తుల బ్రాండ్ మాన్యవర్ మోహే తమ వెడ్డింగ్ అంబాసిడర్ నగరానికి చెందిన సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూజ్ను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని బంజారాహిల్స్లో నిర్వహించిన ఓ మీడియా సమావేశంలో మాన్యవర్ ప్రతినిధులు ప్రకటించారు. దేశవ్యాప్తంగా 15 మంది వెడ్డింగ్ అంబాసిడర్ల నియామకం జరపడం ఇదే మొదటి సారని పేర్కొన్నారు. ముంబైలోని తాజ్ మహల్ హోటల్లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో వెడ్డింగ్ సూత్ర ఇన్ఫ్లుయెన్సర్ అవార్డ్ అందుకున్న నేపథ్యంలో వివాహ రాయబారిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తమన్నా రూజ్ అన్నారు. ఈ హోదాతో దేశవ్యాప్తంగా వెడ్డింగ్ ఇండస్ట్రీలో నగర ప్రతిష్ట ఇనుమడించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.





**సనత్ నగర్ లి(ప్రజాబలం ప్రతినిధి )** సెప్టెంబర్ 22 సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో నిర్వహించబోయే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రావాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ని ఆహ్వానించిన ఆలయ ఈవో, ప్రధాన పూజరులు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు.

సనత్ నగర్ లోని సెవెన్ టెంపుల్స్ లో నిర్వహించబోయే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రావాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ని ఆహ్వానించిన ఆలయ ప్రధాన పూజారి, కమిటీ సభ్యులు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22** : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన తనకు గ్రామ శివారులో గల భూమి ఆస్తులు ఉన్న వారి పేర్లు తొలగించి అసలు పట్టాదారులు అయినా తమ పేరిట పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఎ.ఐ.ఎస్.బి.విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట బి.సి.వసతి గృహం,బెల్లంపల్లి ఎస్.సి.వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెన్నూర్ పట్టణానికి చెందిన కొట్ల సతీష్ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని తన ఇంటికి ఇంటి పన్ను అధికంగా వస్తుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రసూల్ బి తన భర్త మరణించారని,తన పిల్లలు తన పోషణ చూసుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామానికి చెందిన పెంద్రం యశ్వంత్ రావు తాను దివ్యాంగుడను అని,గత 10 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.హాజీపూర్ మండలం బుద్ధిపల్లి గ్రామానికి చెందిన ఐరగడ్డ దేవమ్మ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్చి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్ మండలం గోపాల్ నాగారం గ్రామానికి చెందిన గాజుల తిరుపతి, గాజుల వెంకటేశం, గాజుల రవి తమ తండ్రి పేరిట తాండూర్ గ్రామ శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరుట చూపుతోందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామానికి చెందిన రైతులు తమ చేనులోనికి వెళ్లడానికి దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన మర్పల్లికి మల్లొక ట్రైన్ ప్రజలు
## సద్విని యోగించుకోవాలి





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 22 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి / మన మర్పల్లి కి మల్లొక కొత్త ట్రైన్ జాల్నా నుండి తిరుచనూరు కొత్త ట్రైన్ 22 .9. 2025 ఉదయమ్ 4 గంటలకు మార్పల్లి స్టేషన్ చెరు కుం కుంటుంధి. మర్పల్లి నుండి బయలుదేరి తిరుచనూరు (తిరుపతి పట్టణానికి అతి సమీపం లో గల స్టేషన్) 22. 9.25 రోజు సాయంత్రం 7. 30 నిమిషాలకు తిరుచానూరు చేరుతుంధీ. ఈ రైలు ప్రతి సోమవారం మాన మార్పల్లి స్టేషన్ కు వాస్తుంధీ. కాబట్టి మర్పల్లి మండల ప్రజలు, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని ఉపయో గించు కోగల రని తెలిపారు కార్యక్రమంలో మర్పల్లి సాధన కమిటీ సభ్యులు కుమారి వెంకటేశం బి ఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ రమేష్ మిత్ర చంద్రశేఖర్ రెడ్డి పైలు నరసింహులు మల్లేశం యూసుఫ్ ఇనాయత్ వెంకటేష్ మధు బాలరాజ్ పాండు గోపాల్ రాజేందర్ రాజు నయీమ్ ధర్మయ్య శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డ్రైనేజీ బ్లాక్ ను తొలగించి అక్రమ కట్టడాన్ని జేసీబీతో కూల్చి వేసేలా చర్యలు తీసుకున్నారు



**బేగంపేట్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 22** డ్రైనేజిని బ్లాక్ చేసి.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ గోడను నిర్మించి ప్రజలను, వాహనదారులను దీర్ఘకాలంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యవహారంపై స్థానికులు పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ని ఆశ్రయించగా వారు స్పందించి బేగంపేట్ డివిజన్ బ్రాహ్మణవాడ వెళ్లి 6 గంటలు కదలకుండా కూర్చొని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ బ్లాక్ ను తొలగించి అక్రమ కట్టడాన్ని జేసీబీతో కూల్చి వేసేలా చర్యలు తీసుకున్నారు.. కోట నీలిమ చొరవతో ఎన్నో రోజులుగా సతమతవుతున్న సమస్యలకు పరిష్కారం దొరికింది.. మా ఏరియాకు వచ్చి 6 గంటలు కదలకుండా పట్టుదలతో కూర్చొని మా సమస్యలను పరిష్కరించిన డాక్టర్ కోట నీలిమ కి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం: బేగంపేట్ డివిజన్, బ్రాహ్మణవాడి స్థానికులు

# మలయాళీలకు ఓనం పండుగ శుభాకాంక్షలు..బండి రమేష్




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 22:**మలయాళీల రాష్ట్ర పండుగ ఓనం. ఈ పండుగను కూకట్పల్లి నియోజకవర్గంలో ఉన్న మలయాళీలు నవోదయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్పల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారికి పండుగ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కేరళ అని అలాంటి విద్యాధికులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను అందించడం అభినందనీయమన్నారు. మలయాళీలు ఎక్కడికి వెళ్లినా అక్కడ స్థానికులతో సోదర భావంతో మెలగడం వారితో కలిసి పోవడం మంచి పరిణామం అన్నారు. కూకట్పల్లిలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నివసిస్తున్న మలయాళీ సోదరులకు అయినా ప్రభుత్వ పరంగా ఎలాంటి అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. కేరళ వాసులు ఎక్కడికి వెళ్లినా వారి సంస్కృతిని కాపాడుకుంటూ ఉండటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మలయాళీ మహిళలు నిర్వహించిన ఆటపాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్ బాబు, మేఘనాథ్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై టిప్పర్ బోల్తా డ్రైవర్ కు స్వల్ప గాయాలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** టిప్పర్ బోల్తా పడి డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి, ఈ సంఘటన జాతీయ రహదారి, నాందేడ్- అకోలా 161, సుల్తాన్పూర్ గ్రామ శివారులో, ఆదివారం జరిగింది, జాతీయ రహదారిపై జోగిపేట వైపు వెళ్తున్న టిప్పర్, బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి, టిప్పర్ జాతీయ రహదారిపై పడిపోవడంతో, అటుగా వెళ్లే వాహనాలు, ముందుకు వెళ్లే అవకాశం లేక, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, విషయం తెలుసుకున్న, ( హెచ్ ఏ ఐ ) టోల్ ప్లాజా కు సమాచారం అందించడంతో, పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి, క్రేన్ సహాయంతో, రోడ్డుకు అడ్డంగా పడిపోయిన టిప్పర్ను పక్కకు తొలగించి, వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు, రోడ్డుపై పడిపోయిన కంకర దస్టును, గ్రామ మాజీ సర్పంచ్ గుండన్న గారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నల్లగండ్ల వెంకటరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గొల్ల మహేష్,ల సహకారంతో, ట్రాక్టర్ బుల్డోజర్ తో రోడ్డుపై పడ్డ దస్ట్ ను తొలగించారు.....

## పండగల పూట పంచాయతీ కార్యదర్శుల పరేషాన్

## పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిన పండగ

## సంవత్సరం గడిచిన విడుదలకాని నిధులు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగైన, బతుకమ్మ,దసరా,పండుగలు, అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గత సంవత్సరం నుండి, గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేయకపోవడంతో, గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు, తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు, పండుగలు ముంచుకొస్తున్న తరుణంలో గ్రామాలలో చేయవలసిన పనులు ఎక్కడివి అక్కడ నిలిచిపోవడంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, తమది ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, గత సంవత్సరం కాలం నుండి, గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న, గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని, వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా పండుగలకు పండుగ ఏర్పాట్లు చేయలేకపోతున్నామని, ఆయా గ్రామాల కార్యదర్శిలు అంటున్నారు, వెంటనే ప్రభుత్వం స్పందించి, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు....

# 19 వ డివిజన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి రెండు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య గణేష్ శ్యామ్ లక్కీ జానకి రామయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్యాలయ తరలింపులో అవకతవకలు కానివ్వకండి



Bharatha Rashtra Samithi
Manikonda Muncipality, Gandipet Mandal, R.R. District
Plot no: J4, Road no.5 C/E, Panchavati colony, Manikonda - 500089

Dated the22nd Sept 2025

To
The Special Officer,
Manikonda Municipality,
O/o CDMA Telangana,
Hyderabad.

Sir,
Sub:- Preservation of each and every file/document pertaining to Manikonda Municipality – Proposal to shift the office or merger with Corporation – Regarding.

...

It is given to understand that the present Municipal Office, Manikonda, is likely to be shifted to a new building near LANCO hills or in the meantime it may be merged with GHMC or any other newly forming Corporation. In this connection it is submitted that it is very important to preserve every file/document of the Municipality either in digital form or hard copy as there were many irregularities surfaced in the Media about the Municipality. Also, there were reports about illegal constructions, TDRs, OCs, permissions in open spaces and with door numbers, property tax assessment, RTIs, Corruption charges, etc. Because, there are no proper replies on the RTIs pertaining to past records shifted from Gram Panchayats to Municipality. the present Municipal Commissioner is not taking any interest on the issues pertaining to his predecessor's period, records preservation is a must. Also, even today though the Municipality is under the control of Special Officer, but still the erstwhile Council Body is controlling the various activities of the Municipality which are evident from the media. Hence, there is every possibility of misplacing the files/documents in the name of shifting of the office. Hence, we demand that all the files/documents should be preserved with utmost care and any misplacement of the same, the responsibility needs to be owned by the Municipal Commissioner and the Special Officer.

Thanking you,
Yours sincerely,

(GUTTAMEDI NARENDER) General Secretary | (KUMBHAGALLA DHANRAJ) Working President | (SITARAM DHULIPALA) President

22 SEP 2025 HYDERABAD



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 సెప్టెంబర్ 2025**మణికొండ పురపాలక సంఘం ప్రస్తుతం కౌన్సిల్ కాలపరిమితి ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్ పర్యవేక్షణలో రోజువారి కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా ప్రస్తుత పురపాలక సంఘ ఆఫీసును లాంకో హిల్స్ దగ్గర నిర్మిస్తున్న కొత్త భవనంలోకి మారుస్తారు అన్న ఊహాగానాలు లేదా మణికొండ పురపాలక సంఘాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో లేక ఇతరమైన కార్పొరేషన్లో అయినా విలీనం చేసే అవకాశం ఉందని, కావున ఇట్టి పరిస్థితులలో ముఖ్యమైన ఫైల్స్, డాక్యుమెంట్స్, ఓసీలు, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్స్ సంబంధించిన ఫైల్స్, ఆస్తి పన్ను వివరాలు, ఐదు సంవత్సరాల కౌన్సిల్ సమావేశ కాలం, ప్రస్తుత సంవత్సర కాలంలో జరిగిన పూర్తి సమాచారం మొదలగునవి భద్రపరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పుడు ఉన్న ఆఫీస్ వేరొక చోటకి తరలిస్తున్నా మన్న పేరుతో ఫైల్స్, డాక్యుమెంట్స్ గల్లంతయ్యే అవకాశం మెండుగా ఉన్నది. కావున మున్సిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఫైల్స్ అన్నింటిని పూర్తిస్థాయిలో భద్ర పరచాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తు ఒక వినతి పత్రాన్ని స్పెషల్ ఆఫీసర్ ఆఫీసులో అందుబాటులో ఉన్న డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్ రావుకి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, కిరణ్ యాలాల, సంగం శ్రీకాంత్, భాను చందర్, సుమనళిని, గోరుకంటి విఠల్, బాబు రావు, దస్తగిర్ తది తరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో నారాయణి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మంత్రి,



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22 ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణ కేంద్రంలో అతిపెద్ద షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈరోజు సోమవారం విచ్చేసి, షాపింగ్ మాల్ ను ప్రారంభించిన అనంతరం షాపింగ్ మాల్ ఏర్పాటుచేసిన, నిర్వాహకులను మంత్రి అభినందించారు, ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, వ్యాపార కేంద్రంగా జోగిపేట పట్టణ అభివృద్ధికి, కృషి చేస్తున్నామన్నారు, ఈయనతో పాటు యూట్యూబ్ పెమ్





ఫోక్ సింగర్ అండ్ డాన్సర్, నాగదుర్గ, ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు, జోగిపేట ఏఎంసీ చైర్మన్ మక్త, జగన్ మోహన్ రెడ్డి, మార్కే పేడ్, డైరెక్టర్, శేరి, జగన్ మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.....

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 22:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి రాధికగుప్తా (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంతంలో పుట్టిన బతుకమ్మ విశ్వవ్యాప్తమైందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు



**సన్నత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 22** తెలంగాణ ప్రాంతంలో పుట్టిన బతుకమ్మ విశ్వవ్యాప్తమైందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, ట్యాంక్ బండ్ పై, %వాదీ% స్టేడియంలో ఎంతో వైభవంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిపిన విషయాన్ని వివరించారు. నేడు బతుకమ్మ పండుగను దేశ విదేశాలలో నిర్వహించడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. బతుకమ్మ విశిష్టతను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. ఈ నెల 24 వ తేదీన పీపుల్స్ ప్లాజా లో బి ఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు సనత్ నగర్ నియోజకవర్గం నుండి మహిళలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ లు కుర్మ హేమలత, మన్నే కవితా రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, మహిళా నాయకులు తుల ఉమ, సుశీలారెడ్డి, సుమిత్రానంద్, కీర్తిలత, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, హన్మంతరావు, వెంకటేష్ రాజు, ఆకుల హరికృష్ణ, నాయకులు లక్ష్మీపతి, శ్రీహరి, ఏసూరి మహేష్, ప్రేమ్, కిషోర్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్తా, కర్నాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, ఖలీల్, బాసా లక్ష్మి, రోజా రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత అధికారులు పెద్ద ఎత్తున ఉద్యోగులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పండితాపురం లో శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



**ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 22 (ప్రజాబలం)** ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి మండలంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి గ్రామంలో మహిళలు ఉయ్యాల పాటలతోమారుమోగాయి రంగురంగుల పూలను పేర్చి రాగయుక్తమైన పాటలకు లయబద్ధంగా తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు. ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు. అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి. అందులో తంగేడు పువ్వు, గునుగు పువ్వు, సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు. అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది. ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా, చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారుఅమ్మవారికి నైవేద్యంగాపిత్రు పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుకజరుపుకుంటారు ఈ రోజున చాలా మంది తమ పెద్దలను పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యంలో నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు బానోతు శ్రీను భూక్య నాగేంద్రబాబు తురక రవి. దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్. బానోతు అచ్చమ్మ గొడుగురమేష్ బి వీర నాగులు బానోతు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన... మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) సెప్టెంబర్ 22** : సోమవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి దర్శించుకున్నారు.

అనంతరం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించనున్న నేపద్యం లో చేపట్టుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశించారు.




ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని NHAI ప్రాజెక్ట్స్ పై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో వివిధ జిల్లాల కలెక్టర్లు**




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 22:**రాష్ట్రంలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవేస్, రీజనల్ రింగ్ రోడ్డు అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేసారు. ఇందుకు పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం అంశంపై సమీక్షలో చర్చించిన ముఖ్యమంత్రి వీలైనంత త్వరగా రూట్ మ్యాప్ పై తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. హైదరాబాద్– శ్రీశైలం హైవే లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యల వివరాలను ఉన్నతాధికారులకు అందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ తదితరులు

## జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ పండగ

### బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి మహిళా అధికారులు, సిబ్బంది









**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 22:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ, తెలంగాణ ఆచార సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.

తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సోమవారం శామీర్పేట కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మలకు కొబ్బరికాయలు కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మ ఆడారు. అలాగే జిల్లా స్థాయి మహిళా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది బతుకమ్మ ఆడారు. అందంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను మధ్యలో మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పండగను జరుపుకొన్నారు. సాంస్కృతిక సారధులు పాడిన బతుకమ్మ పాటలు అందరిని ఆకర్షించాయి.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు మహర్దశ.

### త్వరలోనే తీరనున్న నియోజకవర్గ ప్రజల ఇబ్బందులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం లోని పలురోడ్లకు మహర్దశ పట్టనుంది. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు రోడ్లను హైబ్రిడ్ యాన్యూ టీ మోడల్( హెచ్ ఏ ఎం ) పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇటీవల హమ్ విధానంలో రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది.

ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ- కోరుట్ల ప్రధాన రహదారి మర్రిపల్లి, మూడపల్లి, మర్రిగడ్డ, చందుర్తి, లింగంపేట, రుద్రంగి, కలికోట, పోసానిపేట, కథలాపూర్ మండలం మీదుగా కోరుట్ల పట్టణం వరకు, చందుర్తి మండల పరిధిలో చందుర్తి- మోత్కరావుపేట మధ్య 10 కిలోమీటర్లు.

కోనరావుపేట మండల పరిధిలో.

మామిడిపల్లి- పల్లె నిజామాబాద్ గ్రామాల మధ్య 4.70 కిలోమీటర్లు, బావు సాయి పేట,- వెంకట్రావుపేట గ్రామాల మధ్య 3.30 కిలోమీటర్లు, వట్టి మల్ల - నిమ్మపల్లి గ్రామాల మధ్య 2.90 కిలోమీటర్లు, వేములవాడ బ్రాంచ్ రోడ్డు వయా చింతల్తన, వేములవాడ మున్సిపల్ వరకు 4.30 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలోనే నిధులు మంజూరు కాబడి, రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.

## మా కాలనీలో వైన్స్ వద్దు...

### ప్రజావాణిలో కాలనీవాసుల ఫిర్యాదు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/**సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డు వీరభద్రనగర్ కాలనీలో మైత్రి వైన్స్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ వైన్స్‌ను నడుపుతున్న నిర్వాహకులపై ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేవని స్థానికులు తెలిపారు. మహిళలు కాలనీకు వెళ్లాలంటే తాగుబోతులు రోడ్డుపైనే తాగి పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ఈ విషయాన్ని ప్రజావాణిలో వినతి పత్రం ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని శాంతి భద్రతలకు భంగం కలగకుండా,మైత్రి వైన్స్‌ను తక్షణమే వేరే ప్రదేశానికి తరలించాలని వారు కోరుతున్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ అనంతరావు కులకర్ణి,వీరన్న ,ప్రసాది రవిశంకర్,మనోహర్, పి.ఎస్. కుమార్, ప్రభాకర్, నాగరాజ్, సంతోష్, శ్రీనివాస్,జనార్ధన్ గౌడ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం రోజున భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆరంభమయ్యాయి.

ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యవచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకం, సతీ సమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతేకాకుండా సుహాసిని పూజ, గ్రామ సేవలు కూడా ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయానికి భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిమయ వాతావరణంతో కలకలలాడింది.

## వేములవాడలో 4 కిలోల బరువు ఉన్న శిశువు సాధారణ ప్రసవం ద్వారా జననం.

### తులసి ఆసుపత్రి గైనకాలజిస్ట్ అనిత వెల్లడి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని తులసి ప్రైవేట్ ఆసుపత్రిలో వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన 25 సంవత్సరాల నిహారిక కు మొదటి పసవంలోనే నాలుగు కేజీల బాబుకు జన్మనిచ్చిన, విషయం అరుదైన కేసుగా డాక్టర్ ఏ.అనిత అభివర్ణించారు.

ఈ సందర్భంగా శిశు జన్మించిన తులసి ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ. అనిత మాట్లాడుతూ సోనోగ్రఫీ తర్వాత, రేడియాలజిస్టులు, గర్భంలో శిశువు బరువుగా ఉందని నిర్ధారించారు. గర్భంలో శిశువు నాలుగు కిలోల బరువు ఉండవచ్చునని భావించి, సి- సెక్షన్ కోసం సిద్ధం చేశామని, అయితే తర్వాత మేము సాధారణ ప్రసవానికి నిర్ణయించుకున్నామని, అదేవిధంగా సాధారణ ప్రసవంలో శిశువు నాలుగు కేజీల బరువుతో జన్మించినట్లు ఆమె తెలిపారు. తల్లి, జన్మించిన బాబు ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న యువకుడిని అభినందించిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి మల్లేశం- భాగ్య దంపతుల కుమారుడు మనీ సాయి మై భారత్ ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకున్న సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 29వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నట్లు ప్రభుత్వ విప్ కు వివరించారు. ఈ సందర్భంగా అవార్డు గెలుచుకున్న విద్యార్థి మనీ సాయి తో పాటు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కూడా స్వీటు తినిపించి, ప్రత్యేకంగా ప్రభుత్వ విప్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్,రెయిన్ కోట్స్ అందజేత.

### సిబ్బంది సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత.

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా పోలీసులతో పాటు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు సేవలందిస్తున్న హెూమ్ గార్డ్స్ కూడా పోలీసు శాఖలో అంతర్ భాగమే అని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి గారి ఆదేశానుసారం సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో హెూమ్ గార్డ్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ ను అందజేయడం జరిగిందన్నారు,కాలం ఏదైనా నిరంతరం ప్రజలకోసం శ్రమించే సిబ్బంది శ్రేయస్సు కోసం ఆలోచించే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత చురుకుగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు,హెూమ్ గార్డ్స్ సిబ్బంది ఎవరికైన వ్యక్తిగత లేదా డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని ఎస్పీ అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్,ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, హెూమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com